


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




•సంపుటి : 4 •సంచిక : 193 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 10 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-



# రేవంత్ రెడ్డి రాంగ్ టైమ్‌లో వెళ్ళారా!

**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణా సీఎం గా గురుతర బాధ్యతలు స్వీకరించిన తరువాత రేవంత్ రెడ్డి తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్లారు. ఆయన అక్కడ గత కొద్ది రోజులుగా పర్యటిస్తున్నారు. పెట్టుబడులను తెలంగాణాకు తీసుకుని రావాలని ఆయన పర్యటన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంటోంది. భవిష్యత్తు తెలంగాణా అంటూ ఒక స్లోగన్ తో రేవంత్ రెడ్డి ఈ టూర్ చేస్తున్నారు. అక్కడ పెట్టుబడిదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి టూర్ మీద విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. పెట్టుబడులు ఏవీ రావడం లేదని కూడా కామెంట్స్ చేస్తున్నాయి. ఇవన్నీ ఇలా ఉంటే అసలు రేవంత్ రెడ్డి ఈ తాజా అమెరికా టూర్ కరెక్టేనా అన్న చర్చ మొదలైంది. ఆయన సరైన టైమ్ లోనే ఈ టూర్ కి వెళ్లారా అన్న సందేహాలు కూడా వస్తున్నాయి. ఎందుకంటే ప్రపంచం అంతా ఇపుడు ఆర్థిక మాంద్యాన్ని తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఎక్కడ చూసినా పారిశ్రామిక కళ తగ్గి వెలవెల బోతోంది. ఏ పెద్ద సంస్థ చూసినా కూడా ఉన్న బాధ్యతల నుంచి తప్పించుకోవాలని అన్నీ తగ్గించుకోవాలని చూస్తోంది. ఈ కటింగ్ బడ్జెట్ మేనేజ్మెంట్ లో బిగ్ షాట్స్ పారిశ్రామిక దిగ్గజాలు తలమునకలు అయి ఉన్న వేళ రేవంత్ రెడ్డి పెట్టుబడుల కోసం అమెరికా టూర్ పెట్టుకోవడం పట్ల చర్చ అయితే సాగుతోంది. ఇక అమెరికా విషయానికి వస్తే అన్నింటిలోనూ అగ్ర తాంబూలంగా ఉన్న ఆ దేశం ఆర్థిక మాంద్యంలో ముందు ప్లేస్ లో ఉంది దాంతోనే సతమతం అవుతోంది. ఆర్థిక మాంద్యం నేపథ్యంలో జాబ్ కటింగ్ అన్నది పెద్ద ఎత్తున చేస్తున్న పరిస్థితి ఉంది. ఉన్న దాన్ని ఎలా నిర్వహించాలి అని పారిశ్రామిక వేత్తలు బుర్రలు బద్ధలు కొట్టుకునే తరుణంగా ఉంది. ఈ టైం లో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడులు అంటూ అమెరికాకు టూర్ కి వెళ్లడం చూస్తే వారికి ఉన్న బాధలకు ఈ వైపుగా చూసే తీరుబాటు కానీ ఓపిక కానీ ఉంటాయా అన్నదే చర్చగా ఉంది. తెలంగాణాలో పెట్టుబడులు పెట్టండి అని అక్కడ కంపెనీలను రేవంత్ రెడ్డి ఎంత కోరినా ఎన్ని రకాలైన రాయితీలు ఇచ్చినా ఈ టైమ్ లో ఎవరు వస్తారు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మరి ఈ పరిస్థితి సీఎం బృందానికి కూడా అర్థం అయింది అని అంటున్నారు. అందుకే రేవంత్ రెడ్డి కూడా అందరినీ కలసి ఒప్పందాలను మాత్రమే కుదుర్చుకుంటూ ఎంఓయూల మీద సైన్ చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఎంఓయూలు అన్నీ కాగితాల మీదనే ఉంటాయి. అవి మెటీరియలైజ్ అయ్యేంతవరకూ ఎవరికీ నమ్మకాలు లేవు అని అంటున్నారు. కథ పెద్దదే ప్రతీ ఒప్పందం అమలు కావాలని రూల్ ఏమీ లేదు. పైగా ఇపుడు ఉన్న ఆర్థిక మాంద్యం లో ఎవరూ కూడా గట్టిగా కమిట్ అయ్యే సూచనలు అయితే లేవు అనే అంటున్నారు. దాంతో ఈ ఎంఓయూల మీద కూడా డిస్కషన్ హాట్ హాట్ గానే సాగుతోంది. ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు అప్పటి ఐటీ మినిస్టర్ కేటీఆర్ అమెరికా టూర్ చేశారు కొన్ని పెట్టుబడులు సాధించారు అంటే ఆనాటి వాతావరణమే వేరు అని అంటున్నారు. ఐటీ బూమ్ అపుడు ఉందని దాని వల్లనే పెట్టుబడులు కొన్ని అయినా తెలంగాణాకు వచ్చాయి అని గుర్తు చేస్తున్నారు. ఆనాటికీ నేటికీ ఎంతో తేడా ఉందని ఈ క్రమంలో ఎవరు పెట్టుబడులు పెడతారు అన్నదే పెద్ద ప్రశ్న అని అంటున్నారు. ఒక కంపెనీ అయినా పరిశ్రమ అయినా పెట్టుబడులు పెట్టాలీ అంటే దానికి తగిన మార్కెట్ కూడా చూసుకోవాల్సి ఉంటుంది.అందువల్ల రేవంత్ రెడ్డి సీఎం గా తొలి అమెరికా టూర్ ఎలా ఉంది రిజల్ట్ ఏమిటి అన్నది విశ్లేషించుకునే ముందు ఇవన్నీ కూడా చూడాల్సి ఉంటుంది. దాని కంటే ముందు రేవంత్ రెడ్డి రాంగ్ టైమ్ టూర్ ని ఎంచుకున్నారు అన్నది కూడా గుర్తుంచుకోవాలని అంటున్నారు.

## ఈ జిల్లాలకు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్ జారీ



**అక్షరవిజేత తెలంగాణ :** తెలంగాణ పలు జిల్లాల్లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. జార?ండ్, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉత్తర ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ జార?ండ్ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. అలాగే, సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉత్తర-దక్షిణ ద్రోణి రాయలసీమ నుంచి ఇంటీరియర్ తమిళనాడు గుండా కొమోరిన్ ప్రాంతం వరకు ఉందని పేర్కొంది. ఇక శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. అలాగే, శనివారం నుంచి ఆదివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. మంచిర్యాల, జయశంకర్, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేటతో పాటు పలు జిల్లాలు, హైదరాబాద్ నగర పరిధిలోని పలుచోట్ల వర్షాపాతం నమోదైంది.

## నవజాత శిశువును పీక్కుతిన్న కుక్కలు..!



**అక్షరవిజేత వరంగల్ :** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి వద్ద శుక్రవారం దారుణ ఘటన చోటు చేసుకున్నది. ఎంజీఎం వద్ద కుక్కలు నాలుగు రోజుల వయసున్న నవజాత శిశువును పీక్కుతిన్నాయి. ఇది గమనించిన సెక్యూరిటీ గార్డులతో పాటు అక్కడే ఉన్న రోగుల బంధువులు కుక్కలను చెదరగొట్టారు. ఎంజీఎం క్యాజువాలిటీ ఎదుట ఈ ఘటన చోటు చేసుకున్నది. కుక్కలు దాదాపు శిశువు సగ భాగాన్ని తినేశాయి. ఆ తర్వాత శిశువు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎంజీఎం మార్చురిలో భద్రపరిచారు. అయితే, శిశువు మగనా.. ఆడనే అనే విషయం తెలియరాలేదు. శిశువు ఆనవాళ్లు గుర్తించడం కష్టంగా మారింది. శిశువును కుక్కలు ఎక్కడి నుంచి తీసుకువచ్చాయా? ఎవరైనా శిశువు మృతదేహాన్ని పడేసి వెళ్లారా? అనేది తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శిశువును ఎవరు పడేసి వెళ్లారనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజీని సైతం పరిశీలిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## న్యాయవాదుల సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### - పల్లా రాజేశ్వర్ రెడ్డి



**అక్షరవిజేత జనగామ :** న్యాయవాద దంపతులపై పోలీసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. న్యాయవాదుల నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జనగామలో న్యాయవాదుల దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లాయర్స్‌పై దాడికి పాల్పడిన పోలీసులను బదిలీ చేయడం కాదు, ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసులు లంచాలకు మరిగి ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. ఒక ఎమ్మెల్యేగా ఉన్న తనపైనే నాలుగు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటే సామాన్య ప్రజలను ఇంకెం తగా వేధిస్తున్నారో తెలుస్తుందన్నారు. దొంగలను, దోపిడీదారులను పట్టుకోమని పోలీసులను పెడితే, పోలీసు లే దొంగలుగా మారి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. న్యాయవాదుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని అడ్వకేట్లకు హామీ ఇచ్చారు. కాగా, జనగామలో న్యాయవాద దంపతులపై పోలీ సుల దాడి ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. జనగామ ఇన్‌స్పెక్టర్ ఎల్. రఘుపతి రెడ్డి, ఎస్ఐ పీ. తిరుపతిని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ చేశారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం మనందరి సామాజిక బాధ్యత...

### - భూపాలపల్లిలో కలెక్టర్ తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా మనమంతా ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం - పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఎల్బి నగర్(18,19 వార్డులు)లో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే మొక్కలను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని, పచ్చదనం, పరిశుభ్రతతో గ్రామాలు, పట్టణాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, కార్యాలయాల వద్ద, పొలాల వద్ద, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా కురిసి పాడి పంటలతో అందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రేమించడం,



ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలని అన్నారు.

- అనంతరం భూపాలపల్లి మెయిన్ రోడ్డు నుండి వంద పడకల ఆసుపత్రికి వెళ్ళే రోడ్డు ను ఇటీవల రూ.30 లక్షలతో సీసీ రోడ్డు వేయగా, అట్టి రోడ్డును ఈరోజు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దామగుండం అడవి విధ్వంసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### -ఎన్నో ఔషధ మొక్కలు ఉన్న దామ గుండం అటవీ ప్రాంతం
### -వికారాబాద్ జిల్లా మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణం
### -దామగుండమును ఈ గండం నుండి తప్పించకపోతే మనకు యమగండమే
### -పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై గీత



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి:** ఉత్తర తెలంగాణకు ఆక్సిజన్ అందించే వికారాబాద్ అడవిలో ఉన్నటువంటి పూడూర్ దామగుండం ఆడవిలో 16000 ( పదహారు వేల) రకాల చెట్లు ఔషధ గుణాలు కలిగి ఉన్నటువంటి (మెడిసినల్ ప్లాంట్స్) చెట్లు ఉండడం వల్ల ఈ గాలిలో అనేక రోగాలను నయం చేసే మహత్యం గా వర్ణిస్తారు. 500 అరుదైన చెట్లు. 2000( రెండువేల సంవత్సరాల ) చరిత్ర కలిగిన పురాతనమైన చెట్లు వీటితోపాటు వివిధ రకాల జంతువులు, పక్షులు అనేక రకాలైన జీవరాసులు ఈ అడవిలో ఉన్నాయి. మొత్తం 12 లక్షల చెట్లను కొట్టి వేయడానికి ఫారెస్ట్, రెవెన్యూ, ఎండోమెంట్, పర్యావరణం ఇలా మొత్తం 16 శాఖలు కండ్లు మూసుకొని వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ కోసం అనుమతులు ఇస్తూ దామగుండం అడవి విధ్వంసానికి సహకరిస్తున్నాయి. బలమైన రాజకీయ ఒత్తిడిలా లేకుంటే ఆర్థిక ప్యాకేజీల మహత్యమ మరి ఆయా శాఖ అధికారులకి తెలియాలి.

ఇది 2010లో నిర్ణయమైనప్పటికీ పర్యావరణవేత్తలు శాస్త్రవేత్తల పోరాటంతో ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు తిరిగి కొనసాగించడం అంటే పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల హెచ్చరికలను లెక్కచేయక పోవడం అంటే ప్రకృతి విధ్వంసానికి ఒడిగట్టినట్లే. ఇంతటి వృక్ష సంపదను విధ్వంసం చేయడం వల్ల వికారాబాద్ కు వచ్చే లాభమేమిటి అంటే "0" కానీ నష్టమైతే ఉంది. వి ఎల్ ఎఫ్ నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణంతో దామగుండం నుండి ఎటు చూసినా 70 కిలోమీటర్లు రేడియేషన్ ప్రమాదం లో పడబోతుంది. ఇప్పటికే యూఎస్ లోని విచ్గన్ ఫారెస్ట్ వీఎల్ఎఫ్ తో ధ్వంసం అయ్యింది. ఈ రేడియేషన్ ప్రభావాన్ని అంచనా వేసిన 11 రాష్ట్రాలు వి ఎల్ ఎఫ్ ప్రాజెక్టును నిరాకరించాయి. దేశంలో 106255 నిరుపయోగంగా ఉన్న భూములు ఈ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి అనువైనవి గా ఉన్నాయి. ఉదాహ: కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లాలో బంగారం జనుల మైనింగ్ జరిగినటువంటి ప్రాంతం లాంటి అనువైన స్థలాలు చాలా అని ఉన్నాయి. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని పరిగిలో ఏర్పాటుకు ప్రభుత్వం సాగతిస్తున్నది ముఖ్యంగా అప్పుడు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న రామ్మోహన్ రెడ్డి గారు ఈ అడవి విధ్వంసానికి కంకణ బద్ధులై ఉన్నారు. కారణం స్వలాభమా లేదా ప్రాంత అభివృద్ధి కోసమా అని చూసినట్లయితే నేవీలో అడపాదడపాక ఉద్యోగాలు ఇవ్వడానికి కుదరదు నేవీ రిక్రూట్మెంట్ కు ఒక విధానము ఉంటుంది ఆ పద్ధతుల ప్రకారం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం కుదరదు. వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ రావడం వల్ల అభివృద్ధి జరుగుతుంది ప్రపంచం అంతా ఇటు చూస్తుంది అని చెప్తున్నారు. కానీ వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఇక్కడ ఉన్న ప్రజలు రేడియేషన్ కారణంగా తట్ట, బుట్టా సర్దుకొని పోయే పరిస్థితి రావచ్చు అని ప్రపంచమంత దామగుండాన్ని జాలిగా చూస్తుంది. వి ఎల్ ఎఫ్ రాడార్ స్టేషన్ తో ఈ ప్రాంతానికి ఎలాంటి ఉపయోగం లేనప్పుడు 12 లక్షల చెట్లను నరకడం వల్ల ఎమ్మెల్యే గారికి డ్రీమ్ ప్రాజెక్టు ఎట్లా అయితది. ఈ స్టేషన్ రావడంతో ఎమ్మెల్యే గారు అభివృద్ధి చెందుతారా? ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి చెందుతారా? అనేది శోచనీయమే.

వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత చారిత్రక రూపాలు కనుమరుగయ్యేలా ఈసా, మూసి, కాగ్న నదుల జన్మస్థలం కృష్ణ ఉపనదులు ప్రమాదంలో పడబోతున్నాయి. హుస్సేన్ సాగర్ మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతుంది. 2900( రెండు వేల తొమ్మిది వందల) ఎకరాలు అడివి,12 లక్షల వృక్షాలు పోవడంతో జిల్లాలో చారిత్రక రూపాలు కనుమరుగాడవడం తో పాటు బోర్లు బావులు ఎండిపోతాయి జిల్లాలో బలమైన నీటి వనరులు లేక పేద రైతులు వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు మధ్యతరగతి రైతులు కొంత ఆర్థికంగా అప్పులు చేసి బోర్లు బావులు ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేస్తున్నారు. దామగుండం అడవి ధ్వంసంతో బోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక యువత అతలాకుతలమైతున్న నిరుద్యోగ జిల్లాగా పేరున్న వికారాబాద్ జిల్లాలో ఎంతో కొంత వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను కూడా నీటి నిల్వలు లేకుండా చేసి నష్టాలపాలు చేయకూడదు.

వికారాబాద్ జిల్లా మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణం కొరకు ఇచ్చినా అనుమతులు అన్నింటిని రద్దు చేయాలి. ఈ ప్రాజెక్టును దామగుండం అడవిలో ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం నుండి హామీ వచ్చేవరకు వికారాబాద్ జిల్లా ప్రజలు బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించవలసి ఉన్నది " దామగుండంను ఈ గండం నుండి తప్పించకపోతే మనకు యమగండమే " కాబట్టి వికారాబాద్ జిల్లా ప్రస్తుత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నాయకులు, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, కార్మిక, రైతు, మహిళ, పాత్రికేయ, ఉద్యోగ, వైద్య, న్యాయ, మానవ హక్కుల సంఘాల నాయకులారా గొంతెత్తి ప్రశ్నించకుంటే ప్రమాదాన్ని చవిచూడాల్సిందే మనమే.దామగుండం అడవి విధ్వంసాన్ని ఆపడంలో న్యాయపరంగా వరల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972, ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986, పిసా యాక్ట్ 1996 లు మనకు తోడ్పడతాయి. దేశంలో ఇప్పటికే సేవ్ దామగుండం అని నినదిస్తూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిరసనలు ప్రారంభమైనాయి. దేశ విదేశాల్లో కూడా పర్యావరణ వేత్తలు మద్దతు ప్రకటిస్తున్నారు కానీ స్థానికంగా మనం కదలక పోవడం వల్ల ప్రభుత్వం వేగాన్ని పెంచుతుంది.కాబట్టి వికారాబాద్ జిల్లా ప్రజల ఉగ్రరూపాన్ని ప్రదర్శించాలి ఉత్తరప్రదేశ్లో 1973లో అప్పటి ప్రభుత్వం 300 చెట్లను నరికేందుకు అనుమతి ఇస్తే చెట్లతో పాటు మమ్మల్ని నరకండి అని పోరాడిన అడవి సత్యాగ్రహం అయినటువంటి చిప్కో ఉద్యమస్ఫూర్తితో పోరాడుదాం! దామగుండం అడవిని 12 లక్షల చెట్లను కాపాడుకుందామని అన్నారు.

# బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రమావత్ అంజి నాయక్



**అక్షర విజేత, కొండమల్లేపల్లి :** బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రమావత్ అంజి నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జె కళ్యాణ్ నాయక్ కి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి అలాగే తన యొక్క నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కి అలాగే నల్గొండ జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షులు బాలాజీ నాయక్ కి నల్గొండ జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు బూతు నాయకులు బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు అభిమానులు అందరికీ పేరు పేరు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఉచిత దుస్తుల పంపిణీ



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ముడుమాల గ్రామం లో ఏర్పాటు చేసిన ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, గ్రామ ప్రముఖులు హాజరై 1నుండి 5వ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేయడిన ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్దులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నదని, దానిలో భాగంగా ఉచిత దుస్తులు పంపిణీ అని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులంతా ప్రతి రోజూ బడి హాజరై చక్కగా చదువుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, రాధరాణి, లక్ష్మీ నారాయణ, సహాయకులు బి అంజనేయులు, డి నిజగుణ శివయోగి, స్వీపర్ జి వెంకటేష్, సర్వీస్ పర్సన్స్ శివమ్మ, సోఫీ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ, మునీబాయి, మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### -అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగా రెడ్డి





**అక్షర విజేత పటాన్చెరువు :** దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కె ఎస్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన వినాయకుడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం మధు, కౌన్సిలర్ కృష్ణ, సీనియర్ నాయకులు తులసీ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, జ్ఞానేశ్వర్, బిక్షపతి ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శివనాగ పంచమి

-నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు




**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నాగపంచమి పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ పండుగకు ప్రత్యేకంగా ఆవు పాలతో పాటు పత్రి,కుంకుమ, పసుపు,జొన్న ప్యాలాలతో మహిళలు నాగదేవతకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఇంటికి వచ్చిన ఆడబిడ్డలు ముందుగా ఇంటి దర్వాజాలకు కుంకుమ, పసుపు,పత్రి,జొన్న ప్యాలాలతో పూజలను నిర్వహిస్తారు.అక్క చెల్లెలు అన్న,తమ్ములకు పుట్టకు పూజించిన ఆవుపాలతో కండ్లు కడిగిన అనంతరం ఆడబిడ్డల ఆశీర్వాదం అన్నదమ్ములు తీసుకునే ఈ ఆచారం అనాదిగా వస్తుంది.ఈ పండుగకు పెళ్లైన అక్క చెల్లెలు పుట్టింటికి రావడం ఆనవాయితీగా వస్తుంది. బిచ్కుంద మండల కేంద్రంలోని శివనాగ మందిరం వద్ద నాగదేవతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగ్ సిద్ధార్థ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ర్యాకల సాయిలు,ఉపాధ్యక్షులు గంగాసాగర్,పాకల రవి,బొమ్మల లక్ష్మణ్,కటికే కిషన్,సచిన్,పుట్ట అనిల్ గ్రామ,ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదుస్థితికి ముమ్మాటికీ పి.ఆర్ ,ఆర్.డి శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంకాదా?




**అక్షరవిజేత :నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో గల అంబెడ్కర్ సర్కిల్ వద్ద నిత్యం రద్దిగా ఉండే ప్రాంతంలో సరైన ప్రణాళిక లేకుండా రోడ్డుపైకి వర్షంనీరు వచ్చేలా, నీటి ప్రవాహనికి ఉన్నటువంటి పాత కల్వర్టు మూసివేసి గతంలో కొత్త గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకొని ప్రేక్షక పాత్ర పోషిస్తూ, వర్షాకాలం వచ్చినప్పుడు మాత్రమే అటు గ్రామ పంచాయతి వారు పి.ఆర్,ఆర్.డి శాఖల వారు హంగామా చేసుడు తప్ప, శాశ్వత పరిష్కారం చూపటంలో తాత్సారం చేస్తూ.... మీరు చేసిన తప్పిదం వల్ల జడ్. పి. యస్. యస్.స్కూల్ గ్రౌండ్ లో వర్షపు నీరు నిల్వ ఉండటం మూలంగా బురద వలన హైస్కూల్ ప్రైమరి స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురౌతున్నారు. నిత్యం రద్దిగా ఉండే అంబెడ్కర్ సెంటర్ వద్ద,వర్షాలు కురిసినప్పుడు మోకాలు లోతు నీరు ప్రవహించటం వల్ల ఇటునుండి వెళ్లే మోడల్ స్కూల్ విద్యార్థులు దేవాలయానికి వెళ్లే భక్తులు తాహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రజలు వారాంతపు సంతకు వచ్చే వివిధ గ్రామాల ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురౌతున్నారు ఇదంతా మండలపరిషత్ కార్యాలయానికి ముందు జరుగుతున్న నిత్యం కార్యాలయానికి సంబంధిత అధికారులు వచ్చి పోతుంటారు తప్ప ఈసమస్యకు శాశ్వత పరిస్కారం చూపడంలో విఫలం అయ్యారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు మీనామేషాలు లెక్కించకుండా వర్షపు నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైలం ఆలయానికి ట్రాక్టర్ విరాళం




**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైల దేవస్థానానికి శుక్రవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ శ్రీశైలం శాఖ వారు టాక్టరును సమర్పించారు.బ్యాంకు చైర్మెన్ ఎస్. సత్యప్రకాశ్ సింగ్, కడప వారు సదరు ట్రాక్టరును కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు వారికి అందజేయడం జరిగింది.ఈ ట్రాక్టరు విలువ రూ.12 లక్షల దాకా ఉంటుందని బ్యాంకు అధికారులు తెలియజేశారు.గంగాధరమండపము వద్ద ట్రాక్టరుకు వాహనపూజలను జరిపించబడ్డాయి. కార్యక్రమానంతరం బ్యాంకు అధికారులకు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఐ/సి చంద్రశేఖరశర్మ, ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు, నంద్యాల రీజినల్ మేనేజర్ పి.వి. రమణ, శ్రీశైలం శాఖ మేనేజరు కె.సుబ్రహ్మణ్యం, స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శాఖ పూర్వపు మేనేజర్ కె. రామచంద్రశర్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# శుక్రవారం డ్రై డే నిర్విఘ్నంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం డ్రై డే కార్యక్రమంతో పాటు స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమం చివరి రోజు ఉండటంతో కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటించి డ్రై డే కార్యక్రమంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.ఉదయాన్నే కొత్తకోట మున్సిపాలిటీ లోని 14వ వార్డులో డ్రై డే పనులను పరిశీలించారు. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్ లు ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించారు అనే విషయాలను ప్రజలతో ఆరా తీశారు. స్వయంగా ఇల్లిల్లూ తిరిగి డ్రై డే పాటించారా లేదా ఇంకా ఎక్కడైనా నిలువ నీరు ఉందా అని పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు లోని బాలకిష్టాపూర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమాలు పరిశీలించారు .ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ట్రీ పార్క్ ను చూసి అభినందించిన జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పర్యటించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖకు చెందిన 4.5 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ట్రీ పార్క్ ను సందర్శించారు. పార్క్ లో నడక వ్యాయామం చేసుకునేందుకు దారి తో పాటు పార్కు లో దాదాపు 20 వేల మొక్కలు నాటినట్లు మున్సిపల్ కమిషనర్ వివరించారు. పార్కు మొత్తం కలియతిరిగిన కలక్టర్ మున్సిపల్ కమిటీని అభినందించారు. ఆత్మకూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్ ఆత్మకూరు సి.హెచ్.సి సెంటర్ ను పరిశీలించిన కలక్టర్ రోగులకు అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు.అమరచింత మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ దనం పచ్చదనంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్ లే అవుట్ లోని 10 శాతం స్థలం, రోడ్డుకు ఇరువైపులా ఏవెన్యు ప్లాంటేషన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం దారిలో సైతం పిచ్చి మొక్కలు తీయించి మొక్కలు నాటించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.అమరచింత మున్సిపాలిటీలో చేత్త సేకరణ వాహనాలకు జి.పి.ఎస్. సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, చెత్త వాహనం ఎక్కడ వెళుతుందో ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ ను చూపించారు.

మున్సిపాలిటీలో ఉన్న కొన్ని సమస్యలను వార్డు సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాలో సమస్య వచ్చినప్పుడు తాగు నీటికి ఇబ్బందులు ఏర్పడుతుందని, బోర్లు వేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. చెత్త సేకరణ వాహనాల సంఖ్య పెంచాలని, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఆదేశించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా వనపర్తి బస్ డిపో నుండి ఆత్మకూరు వరకే బస్సు వస్తుందని, అమర్చింత వరకు వచ్చేవిధంగా డిపో మేనేజర్ ను సూచించాలి అని కోరారు. స్పందించిన కలక్టర్ డి.యం తో చర్చిస్తానని తెలిపారు. అంతకు ముందు చేనేత కార్మికుడు దేవరకొండ లచ్చన్న ఇంటిని సందర్శించారు. చేనేత దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత అయిన లచ్చన్న ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి మగ్గాలను పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని, తాగు నీటి నల్లాలు, మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

సింగం పేట గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ పచ్చదనంతో భాగంగా మొక్కను నాటారు. గ్రామ నర్సరీ, డ్రై డే పనులను పరిశీలించారు. ప్రత్యేక అధికారులు మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . జయచంద్ర మోహన్, ప్రోగ్రాం అధికారులు డా . సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మున్సిపల్ చైర్మన్లు విశ్వేశ్వర సుంకేశిని, యం. గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, రాజు, రమేష్ రెడ్డి, ఎంపీడీఓ లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# కనకమహాలక్ష్మి దేవాలయంలో శ్రావణ లక్ష్మి పూజలు



**అక్షర విజేత విశాఖ బ్యూరో::** ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు కొంగుబంగారం అయినటువంటి శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, ఈ సందర్భంగా దేవస్థానంలో ఏర్పాటుచేసిన శ్రావణమాసం పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని సేవించుకున్నారు, రెండు విడతలగా జరిగిన ఈ లక్ష్మి పూజలలో 207 మంది భక్తులు పాల్గొని పూజలు చేశారు, వీళ్ళలో ఇద్దరిని ఎంపిక చేసి ఆలయ మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు చేతుల మీదగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వి రాంబాబు లక్ష్మీదేవి వెండి ప్రతిమలను బహుకరించారు, శ్రావణమాసం నెల రోజులు జరిగే ఈ పూజలకు అవసరమగు పూజా సామాగ్రి అంతయు దేవస్థానం వారే సమకూరుస్తారని దీనికిగాను 400 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, పూజ అనంతరం ఉభయ దాతలకు అమ్మవారి శేష వస్త్రం, కండువా,రవిక, రాగి స్టాండ్ యంత్రం, ప్రసాదం ఇవ్వబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు, అలాగే ఈ శ్రావణ లక్ష్మి ప్రత్యేక పూజలు శ్రావణమాసం నెల రోజులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు మరియు గురు శుక్రవారాలలో ఉదయం ఎనిమిది గంటల నుండి 9 గంటల వరకు ఒక విడత, మరియు 9:30 నుండి 10:30 వరకు మరొక విడతగా ఈ పూజలు జరుగును అని తెలిపారు.

# రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

-మార్కెట్ యార్డులో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** అన్నదాతల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నదాతల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి నూతన మార్కెట్ యార్డ్ లో అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డ్ కమిటీ ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారులిబి మార్కెట్ యార్డ్ ఆదాయ, వ్యయా లపై ఆయన అధికారులతో చర్చించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు

.గేట్ ఎంట్రీ మార్కెట్ యార్డులో ఉద్యోగస్తుల వివరాలు

ప్రతినిత్యం మార్కెట్ యార్డుకు వచ్చే దాన్యం వివరాలు రైతుల విశ్రాంతి కోసం ఏర్పాటు చేసే విశ్రాంతి గదుల సదుపాయాల వివరాలను. ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు సేకరించిన భూ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు అందుకు సంబంధించిన ఫైల్ను వెంటనే తీసుకురావాలని అధికారులను ఆదేశించారు

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క ఎస్ ఆర్ కాలనీ లో శ్రీ వరసిద్ధి వినాయక కుమారస్వామి సహిత ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవం

**-దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు : కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



**అక్షర విజేత పటాన్ చెరువు :** అమీన్ పూర్ మున్సిపాలిటీ కె ఎస్ ఆర్ కాలనీ లో శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక కుమారస్వామి సహిత ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ఈ ఉత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సుధా గారిని వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.

## సిఐ రాంరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** షాద్ నగర్ పట్టణానికి చెందిన దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ఉపయోగించి విచక్షణ రహితంగా కొట్టిన సీఐ రాంరెడ్డినీ ఉద్యోగం నుండి తొలగించి మర్డర్ కేస్ నమోదు చేయాలి సత్వరమే బాధిత మహిళకు న్యాయం చేయాలి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే దోషులకు కఠినమైన శిక్ష పడాలి అని ధర్మ ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది.

## వివాహ మహెూత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**అక్షర విజేత చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని బేక్కం గ్రామానికి చెందిన చెటమోని లలితమ్మ శశిధర్ యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు బేక్కం గ్రామంలో వారి ఇంటి దగ్గర జరిగిన వారి కుమారుడు మల్లేష్ యాదవ్, సుమతి ల వివాహ వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి వర్యులు జూపల్లి అనుచరులు పెబ్బేటి రామచంద్రారెడ్డి,ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్,జంగ బిచుపల్లి యాదవ్,బడికెల బాలు యాదవ్,పెబ్బేటి తేజా రెడ్డి,వడ్డెమాన్ బిచ్చన్న,కాశన్న యాదవ్,పెద్ద మల్లయ్య,జ్యోతిగౌడ్, ఆంజనేయులు ,కృష్ణ,మందడి కృష్ణ,జల్లు కురుమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ కృషి... తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటకు పాటుపడుతూ నిరంతరం వారి సంక్షేమం కోసం తపిస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. సికిందర్, సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ అభియాన్ లో భాగంగా శుక్రవారం మరికల్ మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వారు మాట్లాడుతూ గత జూలై నాటికే ప్రకటించాల్సిన పిఆర్సి ఇప్పటివరకు దాని ఊసేలేదని అన్నారు. 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో హెల్పర్ టీచర్లను నియమించాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఈ పిఆర్సి పై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీను, జ్ఞానేశ్వర్, చంద్ర శేఖర్, సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**





**అక్షర విజేత,మానకొండూరు:** విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రోజున అలుగునూర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతన సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్షసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించవచ్చు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లలను ఓపికతో చదివించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదవాలని, అటువంటి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన అన్నారు. వ్యసనాలు అలవాటు చేసుకుంటే ఆనందం కాదని వివరించారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుని కుటుంబానికి సమాజానికి ఉపయోగపడితే, అదే ఆనందం అని వివరించారు. ప్రతి ఒక్కరూ కలలుకని అవి సాకారం చేసుకోవాలని, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత...!

**- పాఠశాలలో మొక్కలునాటిన మరిపెడఎంపీడీవోపి విజయ**



**అక్షర విజేత మరిపెడ:-** పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలు పెంచుకోవాలని మరిపెడ ఎంపీడీవో పి విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ఎంపీడీవో పి విజయ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ చెట్లను నాటి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలని ఆమె కోరారు.

మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి మానవత్వంతో గ్రామ అభివృద్ధికి ఆర్థిక చేయూతను ఇచ్చారు. శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంకు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో పి విజయ సమక్షంలో 20వేల రూపాయలను ఆమెకు ఈ నిధిని శానిటేషన్, దోమల నివారణ పాకింగ్ నిమిత్తం కోసం గ్రామపంచాయతీకి ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి తెలిపారు. సర్పంచుల పరిపాలన పూర్తయిన తర్వాత పంచాయతీ మనుగడకు ఇబ్బందికరంగా మారిన పరిస్థితులలో దాతల సహకారంతో గ్రామంలోని చిన్న చిన్న పనులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు గ్రామ అభివృద్ధికి సహకరించేవారు ఉంటే ముందుకొచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శారద, టీచర్ రుబీనా, అంగన్వాడి టీచర్లు, కామిడ్ల లక్ష్మీకాంత, అలవాల సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి, గ్రామ పంచాయతీకి చెందిన మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కాలుష్య రహిత వాహనాలను ప్రజలు వినియోగించాలి

**-ఇల్లంతకుంటలో ఏడిఎంఎస్ ఈ బైక్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షర విజేత,మానకొండూరు:** కాలుష్య రహిత వాహనాలను ప్రజలు వినియోగించాలని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని, ముస్కాన్ పేట వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడిఎంఎస్ ఈ బైక్స్ శ్రీలక్ష్మి ఎంటర్ప్రైజెస్ వారి నూతన షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బ్యాటరీ బైక్స్ ల వినియోగం ఎక్కువగా ఉందని, పెట్రోల్, డీజిల్ వాహనాలతో కాలుష్యం సంభవిస్తుందని, ఈ బైక్స్ ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎక్కువ శాతం కాలుష్య నివారణ ఉన్న ఈ బైక్స్ ను వాడితే మానవ మనుగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ బైక్స్ షోరూం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని షోరూమ్ డైరెక్టర్లను కొనియాడారు. అనంతరం నూతన ఈ బైక్ పై మాజీ ఎంపీపీలు వుట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య లతో కలిసి రైడ్ చేశారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ సభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగాలి

## - ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణరావు.





**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నూతన మార్కెట్ కమిటీ సభ్యులందరూ రైతులను సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్ర శివారు కొత్తపల్లి గ్రామంలోని గణపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో భూపాలపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు పూల బొకే ఇచ్చి, శాలువాలు కప్పి, అయ్యవార్ల వేదమంత్రోచ్చరణలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మార్కెట్ ప్రాంగణంలో స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే మొక్కలు నాటి, నీరు పోశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన మార్కెట్ కమిటీ సభ్యులంతా రైతులకు మేలు చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కలిసికట్టుగా పనిచేసే మార్కెట్ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎవరైనా లీడర్లు పేదల నుండి ఒక్క రూపాయి లంచం తీసుకున్నా సహించేది లేదని, అటువంటి వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. త్వరలోనే గణపురం మండలం గాంధీనగర్ గుట్టలల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి గణపురం మండల ముఖ్య నాయకులతోపాటు నియోజకవర్గం నుండి పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటినా యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ .

**అక్షర విజేత మందమర్రి** : ఈరోజుమొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్భంగా .మహంత్ అర్జున్ కుమార్. మాట్లాడుతూ పార్టీ నాయకులు ఈ రోజు మనం ఇండియన్ యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము ఈ రోజు మనం మన దేశ భవిష్యత్తు కోసం కొత్త ప్రయాణాన్ని ప్రారంభించి మన దేశం అనేక.నిరుద్యోగం.నిరక్షరాస్యత, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది అయితే ఈ సవాళ్లకు మనం పరిష్కారాలు కనుగొనడం జరుగుతుంది.

మన దేశంలోని యువత ఏకం కావాలి, కలిసి నిలబడాలి, దేశం కోసం పని చేయాలి. భారత యువజన కాంగ్రెస్‌లో యువత దేశ రాజకీయాల్లో పాల్గొనేందుకు, దేశ సమస్యలకు పరిష్కారాలు కనుగొని, దేశ ప్రగతికి దోహదపడేలా వేదిక కల్పిస్తున్నాం.నేడు యువతకు సాధికారత కనిపిస్తూ, నేడు దేశ ప్రగతి దిశగా పయనిస్తున్నాం.భారతమాతకు విజయం.యువశక్తి చిరకాలం జీవించాలి అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో... ఓరగంటి సురేందర్, కూకట్ల తిరుపతి యాదవ్, మాయ తిరుపతి, టింకు,



మహేష్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# గురుకులంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**అక్షర విజేత అదిలాబాద్ టౌన్**:ఆదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం రోజున ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ప్రపంచ ఆదివాసీల హక్కులకు మద్దతుగా మరియు రక్షణగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రకృతికి గురువులుగా పరిరక్షకులుగా గిరిజనులు చేసిన ముఖ్యమైన సహకారాలు విజయాలను గుర్తించి రోజే ఇది.

సమిష్టి జీవన పద్ధతులు....

పరస్పర సహకారం...

నిష్కల్మషమైన జీవితాలకు సాక్షాలు ఆదివాసీలు.....

మహనీయుల త్యాగాల ఫలితమే మన ప్రస్తుత అస్తిత్వం....

వారి పోరాట త్యాగాల పునాదులే మన ప్రస్తుత జీవనం....

వారసత్వం కాదు వారి కోరింది... శాంతిని కోరి వనజీవనం.

జల్.. జంగల్.. జమీన్... మన విధానం... అనే నినాదాన్ని కొనసాగిస్తూ ఉండాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇందులో భాగంగా గురుకులాల సెక్రటరీ సీతామాలక్ష్మి ఆదేశాల మేరకు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, డాన్సింగ్ అండ్ సింగింగ్, పోటీలు నిర్వహించి



వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ కండే, స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, రిటైర్ ప్రిన్సిపల్ నరసింగరావు , ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ , సురేష్,హరి రామ్, పనింద్ర గౌడ్, సరూప రాణి జ్యోతి మరియు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మొగుళ్ళపల్లి మండలం, ఇస్సిపేట గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్,చిట్యాల మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడారి రమేష్ గారి తండ్రి మాజీ సర్పంచ్ కోడారి కొమురయ్య పరమవదించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, అంతిమ యాత్రలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ



ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.వారి వెంట మొగుళ్ళపల్లి, మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్లో భక్తిశ్రద్ధలతో నాగ పంచమి ..





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** శ్రావణమాసంలో వచ్చే నాగపంచమి పండుగను శుక్లపక్ష పంచమి తేదీ రోజు జరుపుకోవడం ఆనవాయితీ, అయితే శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో,పాత కురువగేరులో వెలిసినటువంటి, శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక ఆలయంలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగదేవతకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అన్ని సమస్యల నుండి విముక్తి చేయాలని ఆ నాగదేవతను స్త్రీలు కోరుకున్నారు. ఉదయం నుండే స్త్రీలు భారీ ఎత్తున పాల్గొని నాగదేవతకు పూజ ఆచరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

## - విద్యుత్ ఏ డి ఈ లోక్ నాద్ రెడ్డి

**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ సెక్షన్ పరిధిలో ఉలేపల్లి తానం చెర్ల,ఎల్లంపేట సెక్షన్ పరిధిలో ఎల్లంపేట, గిరిపురం,నర్సింహుల పేట మండలంలోని కౌసల్య దేవిపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ లలో మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఆయా సబ్ స్టేషన్ లలోని ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులకు 8గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.విద్యుత్ వినియోగ దారులు,రైతులు సహకరించగలరని ఏ డి ఈ కోరారు.

# వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య

**అక్షర విజేత,మానకొండూరు:** ముగ్గురు వ్యక్తులు మానసికంగా ఆర్థికంగా, వేధించడంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, పోరండ్ల గ్రామానికి చెందిన మామిడి మొగిలి చిన్న కుమార్తె అఖిల (20) ఇంటి వద్ద ఉంటూ.. ఎం ఎల్ టి చదువుతోంది. అఖిలను భరత్ అనే యువకుడితో పాటు మరో ఇద్దరు వేధించారని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** హన్మకొండ,శాయంపేట నందు జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .భూపాలపల్లి జిల్లా జడ్పీ మాజీ వైస్ ఛైర్పర్సన్,మాజీ ఎంపిపి శ్రీమతి శ్రీ కళ్ళేపు శోభా రఘుపతి రావు గార్ల కుమార్తె పూజా రావు వెడ్స్ వర్షిత్ రావు వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్ని కాబోయే దంపతులను ఆశీర్వదించారు. అదే విధంగా శాయంపేట మండలం, మైలారం గ్రామవాస్తవ్యులు దూదిపాల రమ మల్లారెడ్డి గార్ల కనిష్ఠ పుత్రిక వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఇదే గ్రామానికి చెందిన ఊకంటి రమ సాంబరెడ్డి గారి



మనుమరాలు రిత్విక రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు గొడుగులను అందజేసిన బిజెపి నాయకుడు రవి సాగర్ దంపతులు.




**అక్షర విజేత మందమర్రి :** మందమరి మండలం పొన్నారం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ధారా రవి సాగర్ దంపతులు అందు గుల శ్రీనివాస్ యువసేన తరపున పాఠశాలలలోని విద్యార్థిని విద్యార్థులకు వర్షాకాలంనీ దృష్టిలో పెట్టుకొని గొడుగులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా రవి సాగర్ దంపతులు మాట్లాడుతూ తనవంతుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిరు సహాయం అందజేశామని, రానున్న రోజుల్లో ప్రభుత్వాలకి అతీతంగా ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు తమ .వంతుగా ఆర్థిక సహాయం అందజేసినందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మందమరి మండలం బిజెపి నాయకులు సంజీవరావు, బీజేవైఎం యూత్ అధ్యక్షులు పెంద్యాల రంజిత్, ఇదా లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



**అక్షర విజేత, గోపాలపురం, :** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పి ఎం ఎస్ ఎం పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని. వైద్యులు డాక్టర్ తెల్లం గంగాధర్ రావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా. గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ తెల్లం గంగాధరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. నల్లజర్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 40 మంది గర్భిణీలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు, ఉద్యోగులు సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ పాల్గొన్నారు.

# మిడ్జిల్ మండలంలో గ్రామ కార్యదర్శి రికార్డు పరిశీలన

**-జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సురేంద్ర ప్రతాప్.**



**అక్షర విజేత: జడ్చర్ల :** మిడ్జిల్ మండలం మంగళగడ్డ తండాలో జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సురేంద్ర ప్రతాప్ పచ్చధనం స్వచ్ఛ ధనం కార్య క్రమం లో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది మరియు మంగళగడ్డ తండాలో గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటి ఇండ్ల ను పరిశీలించి డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం లో పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శి రికార్డులను తనికి చెసినారు. పాఠశాల ను అంగన్వాడీ కేంద్రానీ స్మశాన వాటిక ను సం దర్శించి తండాలో ఆరోగ్య సేవల గురించి తండా వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో ఎంపిడిఓ గీతాంజలి ఈ ఓ ఆర్ డి జగదీశ్ కార్యదర్శి నారన్ రెడ్డిరాజేష్ సునందాసంపత్ కుమార్ పారిజాత ఆశ లక్ష్మమ్మ రామదాసు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లిఫ్ట్ ద్వారా మోటార్లు ఆన్ చేసి లక్ష్మీ కాల్వ ద్వారా రైతాంగానికి సాగునీరు రైతాంగానికి వదిలి అందించిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సాగునీటిని లక్ష్మీ కాల్వ ద్వారా రైతంగానికి అందజేశారు. అనంతరం నియోజకవర్గ అన్ని శాఖల అధికారుల సమీక్ష సమావేశం అనంతరం స్వచ్ఛదనం, పచ్చదనం పథకంలో భాగంగా మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే కార్యాలయం లో మొక్కలను మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నాటారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, పి.ఏ.లు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, గోపాలపురం, :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ఐటీడీఏ కోట రామచంద్ర పురం నందు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన పి. ఓ - శ్రీను కుమార్ , అధికారులు , ఆదివాసీ టీచర్స్ యూనియన్, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించడభడాయి.

కార్యక్రమం లో ట్రైబల్ స్కూల్స్ -కాలేజెస్ నుండి వచ్చిన విద్యార్థులు - విద్యార్థినిలు.. ట్రైబల్ సంస్కృతికా కార్యక్రమలు - నృత్యలతో అలరించారు. అనంతరం అన్ని రంగాలలో రాణించిన వారికీ ప్రోత్సకాలు ఈ కార్యక్రమంలో

గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ వెట్రి సెల్వి జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి చైర్మన్ గంటసాల. వెంకటలక్ష్మి , ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రెసిడెంట్ నారా శేషు ,ఏలూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,కార్యదర్శి గడ్డమనుగు రవి , ఐటీడీఏ పీవో శ్రీను కుమార్ , ఐటీడీఏ అన్ని డిపార్ట్మెంట్ అధికారులు, పోలవరం డి.ఎస్.పి సురేష్ , ఆదివాసీ నాయకులు. వివిధ సంఘాలు, ఎన్డీఏ కూటమి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో ఘనంగా నాగుల పంచమి

**-పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**-సాయిజొన్న పేలాలు పంచదార తొ ప్రత్యేక నైవేద్యం**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలంలో వివిధ గ్రామాలలో శుక్రవారం నాడు నాగుల పంచమి ఘనంగా జరుపుకున్నారు. వడ్డెపల్లి, కొన్యాల, సిరిపుర, హత్నూర, చింతల్ చెరు, దౌల్తాబాద్, గుండ్లమ్యాచునూర్ తదితర గ్రామాల్లో ఉదయాన్నే లేచి స్నానమాచరించి, కొత్త బట్టలు ధరించి, ఇండ్ల ముందు కల్లపు చల్లి ముగ్గులు వేసి పండగ ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళలు, చిన్నపిల్లలు కుటుంబ సమేతంగా వారి కి సమీప నాగులమ్మ పుట్టల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి అమ్మవారికి పాలు, పువ్వులు, పండ్లు నైవేద్యం సమర్పించారు. సాయి జొన్నలతో చేసిన పేలాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకత చాటారు. నాగు పాము విష సర్పమైనప్పటికి రైతులకు నేస్తమని కొలుస్తారు. రైతులకు పాములు పరోక్షంగ సహకరిస్తాయని రైతులు నమ్ముతారు. పంట పొలాల్లో పంటను నాశనం చేసే కీటకాలను, ఎలుకలను చంపుకతిని పంటను పరోక్షంగా కాపాడటంతో పామును రైతులు రైతు నేస్తంగా నాగదేవతగా కొనియాడి పూజలు నిర్వహిస్తారు.

# అమెరికా పర్యటనలో ముఖ్యమంత్రితో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్

**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఐ.టీ. శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అమెరికా పర్యటనల్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పర్యటిస్తున్న నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సైతం తమ వంతు కృషి చేస్తున్నారు. అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణలో పరిశ్రమల పెట్టుబడుల కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో, తన వంతు భాగంగా బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారు. అమెరికా పర్యటనలో సీ.ఎం. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తోపాటు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వాషింగ్టన్ లో జరిగిన పెట్టుబడుల కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు.



# చెట్లను నాటినట్లయితే ప్రకృతిని కాపాడిన వారమవుతాం

**-ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఇ శ్రీధర్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చెట్లను నాటినట్లయితే ప్రకృతిని కాపాడిన వారమవుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ ఇ. శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం లో భాగంగా వికారాబాద్ మండలం ఘట్ కొండాపూర్, అనంతగిరి అటవీ పరిసరాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, వికారాబాద్ జిల్లా స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేక అధికారి ఇ.శ్రీదర్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... వన మహోత్సవ కార్యక్ర మంలో భాగంగా పెద్ద మొత్తంలో చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైదుపల్లి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటిస్తూ... తమ భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటారని అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్ , కలెక్టర్ లు అధికారులతో కలిసి అటవీ ప్రాంతంలోని హిల్ వ్యూ పాయింట్ నుండి అటవీ అందాలను తిలకించారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డివైఎస్ఓ హనుమంతరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ, జిల్లా సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అబ్కారీ, అటవీ శాఖ అధికారులు, జైదుపల్లి పాఠశాల బాల, బాలికలు వున్నారు.

# సింహగిరిపై శ్రావణ మాస పూజలు



**అక్షర విజేత (సింహాచలం) :** శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధి సింహగిరిపై శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా శ్రీ సింహవల్లి తాయారు అమ్మవారి ఆలయంలో 1, కుంకుమార్చన మరియు సహస్రనామార్చన కుంకుమ పూజలు ఎంత వైభవంగా నిర్వహించారు, ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పసుపు కుంకుమ సమర్పించుకున్నారు, అనంతరం పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన బాల్కొండ ఎమ్మెల్యే



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల్లో గల డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఈజీఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో నియోజవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై, ఇతరత్ర అభివృద్ధి పనుల,పలు ప్రభుత్వ పథకాలపై మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండల కేంద్రాల తో పాటు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న మన ఊరు, మనబడి పనులు ఎలా కొనసాగుతున్నాయని, ఎన్ని పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని మరమ్మత్తులు చేయాల్సి ఉందని, ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, ధరణి సమస్యలపై, ఉపాధి హామీ పనులపై, ఉచిత సిలిండర్ పథకం డబ్బులు అందుతున్నాయా లేదా, 200 యూనిట్ల లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నార లేదా అడిగి తెలుసుకున్నారు. పలు ఇతర అంశాలపై కలుగుతున్న ఇబ్బందులపై సైతం అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనుల పై, ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిష్కరించడంలో తీసుకుంటున్న చర్యాలపై సమీక్ష సమావేశంలో అధికారులకు ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నా యా అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే,వేముల ప్రశాంత్ రెడ్డి సమీక్ష సమావేశంలో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

## – బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి

**అక్షర విజేత పిట్లం. :** బాన్సువాడ డిపో ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి కోరారు. పిట్లం మండల కేంద్రంలో గల ఫంక్షనల్ యజమానులతో మాట్లాడి శుభకార్యాలకు ఆర్టీసీ ఇస్తున్న రాయితిని వాటి వివరాలను వెల్లడించారు. 200 కిలోమీటర్ల మేర ఒక సభ్యునికి 63 రూపాయలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు కాగా ఎక్స్ప్రెస్ బస్సులకి 200 కిలోమీటర్లకు ఒక్కొక్కరికి 64 రూపాయల చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10 శాతం రాయితీతో ఇప్పుడు ఆర్టీసీ బస్సులను అందిస్తున్నామని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని బాన్సువాడ డిపో పరిధిలోని బస్ స్టేషన్ కంట్రోలర్లకు ఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా ప్రతి మండలంలో గల ఫంక్షన్ హాల్ యజమానులతో మాట్లాడి ఎవరికైనా రాయితీపై ఆర్టీసీ సేవలు కావాల్సిందే తమకు సంప్రదించాల్సిందిగా వారికి



రాయితీ పత్రాలను తోపాటు కన్సల్టెన్ చేయాల్సిన నంబర్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పిట్లం బస్ స్టేషన్ కంట్రోలర్ సాయన్న,కండక్టర్ గంగాధర్,వినోద్,ఆర్టీసీ సిబ్బంది ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కమ్మరి మల్లేష్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు తక్షణ సహాయం కింద అనారోగ్యానికి గురైన కమ్మర్ మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు వెంటనే అందించారు. ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కమ్మరి మల్లేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు పెండేలా అశోక్, కిష్టా గౌడ్, సాయి, అనిల్, మాజీ ఉపసర్పంచ్ లక్షల గంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం రాజశేఖర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం మహా ఉద్యమంలా సాగాలి

## – ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**అక్షర విజేత, మానకొండూరు:** వన మహోత్సవం మహా ఉద్యమంలా సాగాలి.. ప్రతి పౌరుడు ఒక మొక్క నాటి ఆకుపచ్చ తెలంగాణ ఆవిష్కరణలో తన వంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రోజున తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మానకొండూరు మండలం, గట్టు దుద్దెనపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం చెట్ల యొక్క ప్రాముఖ్యతను పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం, బాధ్యతగా చెట్లను రక్షించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన గాలి లభిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రామస్తులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపదను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుంది, చెట్లను పెంచడం వలన అవి కార్బన్ డై ఆక్సైడ్ తీసుకుని అవి మనకు స్వచ్ఛమైన గాలిని ఇస్తుందని అన్నారు. స్వచ్ఛమైన గాలిని పీల్చడం వలన అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లను సంరక్షించుకోవాలని అన్నారు. గ్రామాల్లో చెట్లను నరికి వేయకుండా అటవీ సంపద కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ.. సామాజిక బాధ్యతగా చెట్లను పెంచి వాటిని కాపాడుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని రెంజల్ గ్రామానికి చెందిన ఆశ వర్కర్ న్యాకపు లక్ష్మి, రెండు రోజుల క్రితం మెండోరా ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహించి తిరిగి వస్తుండగా జాతీయ రహదారిపై ప్రమదానికి గురైంది. లక్ష్మీ భర్త ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ విషయమై స్థానిక రెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్పందించి వెంటనే పదివేల రూపాయల ఆర్థిక సాయం డబ్బులను ప్రమాదానికి గురైన ఆశా వర్కర్ కు రెంజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులకు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు అందజేసి, ఇట్టి ఆర్థిక సాయం డబ్బులను ప్రమాదానికి గురైన ఆశ వర్కర్ లక్ష్మికి అందజేయాలని రెంజర్ల నాయకులకు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికు తెలియజేశారు. దీంతో రేంజర్ల గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందజేసిన పదివేల రూపాయలు ఆర్థిక సాయంని బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు వారి కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మోర్తాడ్ లో మొక్కలు నాటిన వీడిసి అధ్యక్షులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని పలు ప్రాంతాలలో శుక్రవారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపుప్పల అశోక్, ఆర్మూర్ డివిజన్ అధికారి డి.ఎల్.పి.ఓ శివ చరణ్, ఎంపీడీవో తిరుమల, కార్యదర్శి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని, ఇంటి ముందు పూల మొక్కలు, అవసరమయ్యే మొక్కలను నాటుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి తొట్టెలలో నీటి నిల్వలు ఉంచుకోవద్దని, రోజువారీగా కొట్టెలలో నీటిని పట్టుకోవాలని, స్వచ్ఛమైన తాగునీటిని సేవించాలని కాంగ్రెస్ నాయకులు, అధికారులు సూచించారు.

# సుంకేట్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలతో సుంకేట్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుంకేట్ గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించిన పిదప పారిశుధ్య కార్మికులకు శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమాలలో భాగంగా సుంకేట్ దేవి రోడ్డుకు గల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించడం, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాని హాజరైన మండల ప్రత్యేక అధికారి సుంకేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ గ్రామ ప్రజల స్వచ్ఛంద సహాయ సహకారాలు ప్రభుత్వ అధికారులకు అందించడం వల్ల ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం చేసుకోగలుగుతామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చదనంతో నింపుకొని మన సుంకేట్ గ్రామాన్ని స్వచ్ఛ ధనం పచ్చదనంతో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకేట్ గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీ దుర్గ. కారో బార్ రాజేందర్. కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులుతీగేల సంతోష్. ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధీర్ నాయక్ , సాయిరాం, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుల ఎం.సీ. గంగాధర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టిచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమెరికా నుండి తిరిగివస్తున్న బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గత వారం రోజులుగా అమెరికాలో పర్యటించి తెలంగాణకు పెట్టుబడుల కోసం కృషి చేశారు. అందులో భాగంగా బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సైతం తన వంతు సహకారాలు పెట్టుబడులు తెలంగాణకు వచ్చే విధంగా తన వంతు కృషి చేశారు. అమెరికా పర్యటన ముగింపు సందర్భముగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సైతం తిరిగి తెలంగాణకు పయనమయ్యారు.

# మర్డర్ కేసులో నిందితుని 48 గంటల్లో పట్టుకున్న పోలీసులు

## – జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS.



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్డర్ కేసులో నిందితుడు A 1 కృష్ణాను 48 గంటల్లో పట్టుకుని రిమాండ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పత్రిక సమావేశంలో తెలిపారు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ వంతెన ఎన్హెచ్ 167 రోడ్డుపై మృతదేహాన్ని పడేసినందున, పంచాయతీ సెక్రెటరీ రఘు స్వామి ఫిర్యాదు పై కృష్ణ ఎస్సై SM నవీద్ కేసు నమోదు చేయగా, మక్తల్ సిఐ చంద్రశేఖర్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి విచారించగా మరణించిన వ్యక్తి పేరు మహేష్ s/o లేట్ శంతప్ప, వయస్సు 38 సం. వృత్తి ఆటో డ్రైవర్, గ్రామము జాకీర్ వెంకటాపురం, రాయచూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం అని తెలవగా సాంకేతికపరంగా ఇన్వెస్టిగేషన్ చేయగా నిందితుడు A 1 కృష్ణ s/o లేట్ దాసరి వెంకటేష్, 23 సం. ఆటో డ్రైవర్, ఖాదర్ గుండు గ్రామం, రైయిచూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి అతని అక్క లక్ష్మికి 2009లో మరణించిన మహేష్ తో వివాహం జరగగా వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్యాభర్తలకు తరచుగా గొడవలు జరుగుతుండేవి మృతుడు మహేష్ తన భార్యని హత్య చేయగా ఈ విషయంలో మహేష్ పై రైయిచూర్ జిల్లా, యెరగెరా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన కేసులో మహేష్ జైలుకు వెళ్ళగా అప్పటికిఎ1 దగ్గర ముగ్గురు పిల్లల ఉండి వారి బాగోగులు చూస్తుండేవారు. ఐదు నెలల క్రితం మహేష్ బెయిల్ పై విడుదలయ్యాడు దానిపై పంచాయతీ నిర్వహించి మృతుడు తన కొడుకులకు ఒక్కొక్కరికి రెండు ఎకరాలు కుమార్తె కు ఒక ప్లాటు ఇస్తానని అంగీకరించి మళ్లీ పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీనికి సంబంధించి రెండు నెలల నుండి ఎ1 పిల్లల బాగుకోసం భూమి, ప్లాటు గురించి అడగగా అయితే మృతుడు మహేష్ ఈ విషయాన్ని దాటవేశాడు మరియు తనను తన కొడుకుల భూమి రిజిస్ట్రేషన్ మాత్రమే చేస్తానని మరియు అతను తన కుమార్తెకు ప్లాటు ఇవ్వడం ఇష్టం లేదని సమాధానం ఇచ్చాడు మరియు అతను మళ్ళీ పెళ్లి చేసుకుంటానని ఇంకా అడిగితే నీ చెల్లెలిలా నిన్ను చంపేస్తానని బెదిరించాడు. ఎ1 కృష్ణ నన్ను చంపే కంటే ముందు నిన్నే చంపేస్తా అని నిర్ణయించుకున్నాడు. బావమరిది అయిన మహేష్ ను చంపడానికి ఒక ప్లాన్ రూపొందించాడు మరియు వారి ప్లాన్ ప్రకారం ఒకరోజు సాయంత్రం సమయంలో ఇద్దరు బాగా మద్యం తాగిన స్థితిలో ఉన్న సమయంలో ఎ1 స్నేహితుడు అయిన ఎ2 మైనర్ బాలుడు కలిసి అతన్ని కత్తితో నరికి, గొంతు కోసి అనంతరం మృతదేహాన్ని దుప్పటిలో ఉంచి ఆటో మధ్యలో నుంచి అక్కడ నుంచి మరో దుప్పటి కప్పి కృష్ణానది వంతెన రోడ్డుపైకి తీసుకువచ్చి రక్తపు మరకలతో ఉన్న కత్తి దుప్పటి చొక్కాను నదిలో విసిరేశారు తర్వాత మృతదేహాన్ని నదిలోకి విసిరేందుకు ప్రయత్నించారు కానీ వీలు కుదరనందున మృతదేహాన్ని అక్కడే వదిలి పారిపోగా సాంకేతిక ఆధారంగా నిందితుని 48 గంటల్లో పోలీసులు పట్టుకొని ఈరోజు నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. నిందితుని వద్ద ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో DSP ఎన్ లింగయ్య పర్యవేక్షణలో నిందితుని పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసులను మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ SM నవీద్, క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్స్ ఏబి సురేందర్ బాబు, అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆత్మీయ పరామర్శ



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం, పెద్దకోమటిపల్లి గ్రామ వాస్తవ్యులు, సీనియర్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు కీ.శే.జక్కుల రాజయ్య మరియు ఇదే గ్రామానికి చెందిన కీ.శే మంద మమత మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట మండల మరియు గ్రామ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఎన్ ఓ పోస్ట్ ఖాళీ ఉండడంతో కంటి ఆపరేషన్లు తాత్కాలికంగా నిలిపివేత

-ఉద్యోగుల బదిలీల వలన నెల రోజుల నుండి కంటి ఆపరేషన్లు చేయలేకపోయాము

-వారం రోజులలో కంటి ఆపరేషన్లు ప్రారంభిస్తాం

-ప్రభుత్వ సివిల్ సర్జన్ కంటి వైద్య నిపుణులు ఎల్ కళావతి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** థియేటర్ లో పని చేసే సిబ్బంది ఎంఎన్ఓ ప్రస్తుతం ఖాళీగా ఉండటంతో కంటి ఆపరేషన్లు తాత్కాలికంగా నిలిచాయని ప్రభుత్వ సివిల్ సర్జన్ కంటి వైద్య నిపుణులు ఎల్. కళావతి అన్నారు. ఎంఎన్ఓ వస్తే వచ్చే వారం నుండి కంటి ఆపరేషన్లు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు ఎల్ కళావతి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కంటి వైద్య సిబ్బంది ఒకేసారి బదిలీపై వెళ్లడంతో కంటి వైద్య ఆపరేషన్లు తాత్కాలికంగా ఆగాయని అన్నారు. థియేటర్ సిబ్బంది వచ్చిన వెంటనే కంటి వైద్య చికిత్సలు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

### కళ్ళకు వచ్చేవ్యాధులు

కంటిశుక్లం, గ్లకోమా, వక్రీభవన లోపాలు దృష్టి లోపం నివారించగల అంధత్వానికి ప్రధాన కారణాలు. కంటిశుక్లం అంధత్వానికి ప్రధాన కారణం 66.2% అంధత్వం, 80.7% కేసులలో తీవ్రమైన దృష్టి లోపం వక్రీభవన లోపం, గ్లకోమా. 80% అంధత్వ కేసులు నయం లేదా నివారించదగినవని ప్రభుత్వ సివిల్ సర్జన్ కంటి వైద్య నిపుణులు ఎల్.కళావతి స్పష్టం చేశారు.

### కంటి చూపు మందగించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

పౌష్టికాహారం తీసుకుంటే కంటి చూపు చక్కగా పనిచేస్తుందన్నారు. షుగర్, బిపి ఉన్న ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డయాబెటిస్ ఉన్న వారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరం మేరకు మందులు వాడితే చూపు మందగించదని ఆమే చెప్పారు. 50 సంవత్సరాల పై బడిన వారు కంటి శుక్ల పరీక్షలు చేయించుకోవాలని ఆమె హితవు పలికారు. కంటిశుక్ల పరీక్షల అనంతరం చూపు మందగించినట్లు నిర్ధారణ అయితే కంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు.

# గ్రామ గ్రామాన బీసీ నినాదం..ఢిల్లీ కోటపై బహుజన జెండా

## -జంతర్ మంతర్ మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతున్న వేముల మహేందర్ గౌడ్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గ్రామ గ్రామాన బీసీల నినాదాన్ని విస్తరించి..ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం అనంతరం మహేందర్ గౌడ్ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడంలేదని, ఓటు అనే ఆయుధంతో అగ్రవర్ణాలకు కొమ్ముకాసే పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి..బహుజనులకు ఓట్లు వేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీని ప్రధానిని చేశామని చెబుతూ..బిజెపి పార్టీ దేశంలో ఓబీసీ అనే పదమే లేకుండా చేసేందుకు కులగణనను చేపట్టడం లేదన్నారు. కులగణనను చేపడితే..బహుజన వాదం బలపడుతుందని భావిస్తున్న బిజెపి.. బీసీలను మరింత అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. అందుకే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం నేర్పి, పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ రాకుండా చేశామన్నారు. ఇండియా కూటమికి మద్దతు తెలుపడంతో బాగా బలపడిందని, తెలంగాణలోని కామారెడ్డిలో రాహుల్ గాంధీ ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను అమలు చేయాలని, రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలు ఓట్లు మావే-సీట్లు మావే-ఢిల్లీ మాదే అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు.

# పర్యవరాణ్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పర్యవరాణ్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని వర్ని చౌరస్తా జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన 75వ వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని, ఇదే మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకమని, అటువంటి పర్యావరణం మొత్తం కాలుష్యం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని, ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళమని అన్నారు. కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని, కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత, మానవ జాతి మనుగడకే ప్రమాదమని అన్నారు. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుందని అన్నారు. 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని, పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా, కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యమని అన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని అన్నారు. ఈ 75వ వన మహోత్సవం సందర్బంగా మనం అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని, వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత: అంటే వృక్షన్ని మనము కాపాడితే, వృక్షాలు మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ వికాస్ మీనా, డిఎఫ్ఓ సుధాకర్, ఎఫ్ఆర్ఓ సంజయ్, ఎఫ్ఆర్ఓ రాధికా, ప్రభాకర్, కార్తీక్, మరంపవన్, పవన్ ముందడ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన వారిని గుర్తించాలి

**-రైతుల సమస్యలు తెలిసిన వ్యక్తిని**

**-20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న**

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తమ పార్టీలోకి రావాలని చెప్పిన కాంగ్రెస్ పార్టీని వీడలేను**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఆశిస్తున్న కొత్త కాపు చెన్నారెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన వారిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని కేరెల్లి గ్రామానికి చెందిన కొత్త కాపు చెన్నారెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి చిన్నారెడ్డి అక్షర విజేత వికార ప్రతినిధితో మాట్లాడారు. గతంలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గా పనిచేశానని, 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ ఎదుగుదల కోసం రాత్రింబవళ్లు కృషి చేశానని అన్నారు. గ్రామపంచాయతీ మెంబర్ గా ఉన్న సమయంలో జాయింట్ అకౌంట్ ఇన్చార్జిగా కొనసాగానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పలుమార్లు మా పార్టీలోకి రావాలని చెప్పిన నేను పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు చెందిన రైతులు ధరణి సమస్యల గురించి నా దగ్గరికి వస్తే వారి సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. స్వయంగా నేను రైతునని, రైతు సమస్యలు బాగా తెలిసిన వ్యక్తిని అని అన్నారు. ధరూర్ మండల పరిధిలోని సీనియర్ నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయని, నాకు ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సపోర్ట్ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డితో అవినాభావ సంబంధాలు ఉన్నాయని, ఆయన నాకు అనుకూలంగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమారును కలిసి ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని చెప్పామని, ఆయన సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఒకవేళ ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నాకు ఇస్తే రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని అన్నారు. ముందుగా మార్కెట్ కమిటీ లోకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం, మార్కెట్ కమిటీ భవనం నిర్మాణం, రైతులు త్రాగడానికి మంచి నీటి సౌకర్యం కల్పిస్తానని అన్నారు. రైతులు తూకంలో మోసపోకుండా చూస్తానని, తూకం రాత్రి సమయంలో కాకుండా పగలు జరిగే విధంగా చూస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ ఎదుగుల కోసం కష్టపడిన వారిని గుర్తిస్తుందని, ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ కు రావడం వలన ఈ పదవిని ఆశిస్తున్నానని అన్నారు.

# ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఖిల్లా రోడ్ చౌరస్తాలో గంజాయి సరఫరా చేస్తున్న షేక్ అబ్దుల్ సమద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 455 గ్రాముల ఎండు గంజాయి, టీవీఎస్ ఎక్సెల్ స్వాధీనం చేసుకున్నామని ఏక్సైజ్ ఎస్.హెచ్.ఓ విలిన్ తెలిపారు. ఎవరైనా గంజాయి కాని, మరే ఇతర మత్తు పదార్యాలు కలిగినున్ను, అమ్మినా చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా అట్టి సమాచారం తెలిస్తే ఎక్సైజ్ ఎస్.ఎచ్.ఓ మొబైల్ 8712658973 కు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. ఈ దాడుల్లో ఎస్సై మల్లేష్, సిబ్బంది షబ్బీరుద్దీన్, ప్రభాకర్, సంజయ్, ధంసింగ్ పాల్గొన్నారు.

# వన మహోత్సవం నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ



**అక్షర విజేత, నిజామాబాద్ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనం నినాదంతో డిచ్ పల్లి మండలంలో రాంపూర్ గ్రామంలో గల ప్రభుత్వ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించ తలచిన వృద్ధాశ్రమంలో శుక్రవారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సాయా గౌడ్, జిల్లా మహిళా శిశు సంక్షామ అధికారిణి రసూల్ బీ, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు, పవర్ గ్రిడ్ అధికారి ప్రభాకర్, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ రాజేష్, డిచ్ పల్లి మండల్ ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపిడిఓ, ఎంపిఓ, ఏపిఓ, టెక్నికల్ అధికారిణి అరుంధతి, మండల అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా మొక్కలు పంపిణీ**

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆరోగ్యకర జీవనాల కోసం ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, మేయర్ దండు నీతూకిరణ్ తో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం చంద్రశేఖర్ కాలనీలో పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ హాల్ ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. పరిసరాలను పరిశీలిస్తూ, అక్కడక్కడా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగి ఉండడాన్ని గమనించిన కలెక్టర్ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. అప్పుడే విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారి నుండి కాపాడుకోగల్గుతారని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, పరిసరాల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇళ్ల ఆవరణలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. దోమల నివారణ కోసం క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా జరిగేలా చూడాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కుళాయి గుతలను పూడ్చివేయాలని, నివాస గృహాల నడుమ మురుగు జలాలు నిలువ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ తదితరులు ఉన్నారు.

# స్కూల్ బ్యాగ్స్, నోటు బుక్స్ పంపిణీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ నియోజకవర్గంలోని మామిడిపల్లిలో తపస్వి సోషల్ ఆర్గనైజేషన్ లోని అనాథ పిల్లలకు జేసిఐ అలుమ్నిక్లబ్ ఆధ్వర్యంలో దాతలు 1995 బ్యాచ్ కానిస్టేబుల్స్, హెచ్2ఓ ఇండియా సభ్యులు గుండు నరేష్ స్కూల్ బ్యాగ్స్, లయన్ సుజాత సూర్యారాజ్ నోట్ బుక్స్ పిల్లలకు అందచేశారు. జేపిసి చైర్మన్ జివిఎన్ రాజు, హెచ్2ఓ-యుఎస్ఏ అధ్యక్షురాలు శ్రీలత కోరాడ దాతలను అభినందించారు. తపస్వి కార్యదర్శి దిలీప్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్2ఓ ఇండియా కొ-ఆర్డినేటర్ విజయానంద్, డైరెక్టర్ లావణ్య, సభ్యులు ప్రశాంత్, నయన్, తపస్వి సభ్యులు శ్రీనివాస్, కవిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసిబి కి చిక్కిన మున్సిపాల్ ఇంచార్జ్ రెవెన్యూ అధికారి నరేంధర్

**-అక్రమ ఆస్తులు రూ.6.07 కోట్లపైనే**

**-రూ.2.93 కోట్ల నోట్ల కట్టలే**

**-బ్యాంకులో బ్యాలేన్స్ రూ.1.10 కోట్లు**

**-స్థిరాస్తుల విలువ రూ.1.98 కోట్లు**

**-ఎసిబి చరిత్రలో ఉమ్మడి జిల్లాలో తొలిసారి కోట్ల ఆస్తులు ఉద్యోగి వద్ధ లభ్యం**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఇంచార్జ్ రెవిన్యూ అధికారి దాసరి నరేంధర్ ఎసిబి వలల్లో చిక్కారు. ఇంటిలో దోరికన ఆస్తులు చిట్టా, నోట్ల కట్టలను చూసి ఎసిబి అధికారుల కళ్లు బైర్లు కమ్మాయి. నెల రోజుల క్రితం అవినితి నిరోధక శాఖకు అందిన విశ్వసనీయ సమచారం మేరకు శుక్రవారం తెల్లవారు జామున నిజామాబాద్ ఎసిబి అధికారులు నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ రెవెన్యూ అధికారి దాసరి నరేంధర్ ఇంటిపై తెల్లవారు జామున దాడి చేశారు. అక్రమాస్తులు కుడ బేట్టారని వచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోని ఆశోక టవర్ లోని నరేందర్ ఇంటిలో, కోటగల్లిలోని మరో ఇంటిలో, నిర్మల్ లోని బందువుల ఇళ్లలో ఎకకాలంలో సోదాలు నిర్వహించారు. సోదాలలో మొత్తం లభించిన ఆస్థులు, నగధు, బంగారం విలువ రూ.రూ.6.07 కోట్లుగా గుర్తించారు. ఇంట్లో నోట్ల కట్టల విలువనే రూ.2.93 కోట్లు గా తెలింది. రూ.500 నోట్ల కట్టలను లెక్కించాడానికి ఎసిబి అధికారులకు డబ్బులు కౌంటింగ్ మేషన్ లను వాడారు. నోట్లను లెక్కించాడానికి సుమారు ఆరుగంటలకు పైగా సమయం పట్టింది. దాసరి నరేంధర్, అతని భార్య, తల్లి పేర్ల మీద వివిధ బ్యాంకు లలోని 7 అకౌంట్లలో రూ.1.10 కోట్లు నగధు ఉన్నట్లు అదారాలు లభించాయి. అతని ఇంటిలో 51 తులాల బంగారు అభరణాలను గుర్తించారు. నిజా మాబాద్ జిల్లాలో ఇతర ప్రాంతాలలో 17 వివిధ ప్రాంతలాలోని స్థిరాస్థుల విలువ రూ.1.98 కోట్లు గా లెక్కించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తొలిసారి ఒక ఉద్యోగి వద్ధ ఆదాయానికి మించి అస్థులు కుడ బెట్టిన ఘటనలో అతి పెద్ధ కేసుగా ఎసిబి అధికారులు తెలుపుతున్నారు. మార్కేట్ (రిజిస్ట్రేషన్) రేటు ప్రకారమే ఆస్థుల విలువ రూ.6.07 కోట్లు అని తెలింది. కాని బహిరంగ మార్కేట్ లో దాని విలువ నాలుగింతలు ఉంటుందని సమాచారం. నరేంధర్ కు తెలంగాణతో పాటు మహరాష్ట్రలోని బందువుల పేరు మీదా బినామి ఆస్తులు కోట్లలో కూడబెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి, నరేందర్ ను రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు.

# అమాయక ప్రజలు వారికి టార్గెట్



**అక్షర విజేత :నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పరిసర ప్రాంతంలోగుర్రం పై స్వారీ చేస్తూ ఇంటి గుమ్మాల ముందువిచిత్ర మైనవేషధారణతో ప్రత్యక్షం అయి మీఇంటిలో గ్రహపీడచేతబడులు ఉన్నవి అని భయబ్రాంతులకు గురైయ్యే విధంగా మాటలు చెప్పి ప్రజలయొక్క అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అందిన కాడికి ధనవస్తురూపానా గుంజుతుంటారు ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.ఐ గంద్రాతి సతీష్ సూచించారు. ఇటీవల సామాజిక మాధ్యామలలో బాగా వైరల్ అయినా గుర్రంబాబాను అతని ముఠా సభ్యులను అరుగుర్ని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు వారి వద్ద నుండి ఒక వాహనం 9వేల రూపాయలు పలురకాల వస్తుసామాగ్రి స్వాదినం చేసుకొని అశ్వాని సురక్షిత కష్టడికి పంపినట్లు పత్రిక సమావేశంలో వెల్లడించారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా బాధ్యత స్వీకరించిన నాగమణి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : వికారాబాద్ సర్పన్ పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నాగమణి వారి ఉపాధ్యాయ బృందం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బాలకిషన్.రమేష్. స్రవంతి, మహబూబ్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బాలకిషన్ మాట్లాడుతూ పాఠశాల పట్ల తన అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉర్దూ మీడియం ఉపాధ్యాయురాలు నసీమ్, ఏ ఏ పీ సి చైర్మన్ అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం బాలకిషన్ నాగమణి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నాగమణి విధులు నిర్వహించనున్నారు.

# స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డ్రైడే ఫ్రైడే



**అక్షర విజేత పిట్లం. :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్నటువంటి స్వచ్ఛతనం పచ్చదనం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో శుక్రవారం నాడు డ్రైవింగ్ కార్యక్రమం పంచాయతీ సెక్రెటరీ లక్ష్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల ప్రభావం ఉంటుంది కావున నీటి కుళాయిల్లో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టుపక్కల చెత్త చదరం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు తమ ఇంటి వద్ద మానవ మనుగడకు మంచి గాలిని ఇచ్చే చెట్లను నాటుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని వీధులలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్ మంగమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గుప్తా రేంజర్ల మైసయ్య నారాయణ మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



# తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్లు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. హెల్పర్లు, టీచర్లు గత 8 సంవత్సరాలుగా వేకెంట్ గురించి ఇబ్బంది పడుతున్నామని, కావున త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. రెండు యాప్ లు పనిచేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదని, రెండు కలిపి ఒక యాప్ గా ఏర్పాటు చేయాలని కోరారు.

అంగన్వాడి సెంటర్లో ఉదయం 9గంటల నుంచి, సాయంత్రం 4గంటల వరకు మాత్రమే ఉండే విధంగా పని భారం తగ్గించాలని కోరారు. బి ఎల్ ఓ డిపార్ట్మెంట్లో తీసివేయాలని, పని భారం ఎక్కువగా ఉన్నదన్నారు. అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫాంలు, ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు.బి ఎల్ ఓ డబ్బులు ఇంతవరకు తీయలేదని, వెంటనే ఇప్పించాలన్నారు. అంగన్వాడి భవనాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నూతన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రాజ్యాంగ ప్రతులను పంపిణీ చేసి కేంద్రం 3.0 మోడీ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**-సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్...**




**అక్షర విజేత/మరికల్/ధన్వాడ:** మరికల్: భారత దేశానికి బ్రిటీష్ ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి స్వతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా , కేంద్రంలోని 3.0 నరేంద్ర మోడీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ప్రతులను దేశ వ్యాప్తంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసి రాజ్యాంగం పట్ల 3.0 నరేంద్ర మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు నారాయణపేట జిల్లా మరికల్ మండల స్థాయి పార్టీ నాయకులు కార్యకర్తల తీలేరు గ్రామ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ.... 2024 సాధారణ ఎన్నికల్లో 400 సీట్లిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రకటించి ప్రచారం చేసిన నేపథ్యంలో , దేశ ప్రజలు 2019 లో ఇచ్చిన 303 మెజార్టీ స్థానాల తీర్పు కంటే కూడా భిన్నంగా 2024 ఎన్నికల్లో తక్కువ స్థానాలను గెలిపించి ఎన్డీఏ కూటమి 3.0 నరేంద్ర మోడీ కి అధికారాన్ని కట్టబెట్టారని ఆయన గుర్తు చేశారు.ఆ ఎన్నికల ప్రచార సందర్భంగా చేసిన బిజెపి నేతలూ , కేంద్ర ప్రభుత్వ పెద్దల రాజ్యాంగ రద్దు ఆలోచన ప్రచార ధరిమిలా భారత రాజ్యాంగాన్ని దేశవ్యాప్తంగా 18 భాషల్లో ప్రచురణ చేసి ఇంటింటికి పంపిణీ చేయాలని గ్రామ గ్రామాన పల్లె నుంచి ఢిల్లీ వరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి కాంస్య విగ్రహాలను కేంద్ర ప్రభుత్వమే ఏర్పాటుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కొండన్న డిమాండ్ చేశారు. తేదీ 15 /8 /2024 న స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇంటింటి పై జాతీయ జెండా ఎగరవేయాలి అన్న కేంద్ర ప్రభుత్వ పిలుపు ను స్వాగతిస్తున్నామనీ , జాతీయ జెండాతో పాటు భరత జాతికి అండగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ప్రతులను కూడా ఇంటింటికి పంపిణీ చేయాలని కొండన్న డిమాండ్ చేశారు.

సిపిఐ నారాయణపేట జిల్లా సమితి సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ 7 దశాబ్దాల స్వతంత్ర భారతంలో కూడా గ్రామీణ ప్రాంతాలే కాకుండా పట్టణ , నగరాల్లో కూడా కుల వివక్షత తీవ్రంగా ఉన్నదని , దేవాలయ ప్రవేశాలు లేక సామాజిక వివక్షతో పాటు కనీసం సొంత డబ్బులు పెట్టి టీలు తాగుదామన్నా హెూటల్స్ లల్లో టీ గ్లాసులు కూడా నోచుకోని దుస్థితిని ప్రభుత్వాలు నివారించాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పి రాము , ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ , దళిత హక్కుల పోరాట సమితి డీహెచ్ పీఎస్ నాయకులు దేవదాస్ మొగులన్న , శేఖర్ , వెంకటేష్ , ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

# ఇస్సిపేట మాజీ సర్పంచ్ కోడారి కొంరయ్య మృతి

**-ఆయన మృతి తీరని లోటు**

**-కొడారి కొంరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి పలువురి ప్రముఖుల సంతాపం**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్ తండ్రి..ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కోడారి కొంరయ్య యాదవ్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ..హైద్రాబాదులోని ఒక ప్రవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ..శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. అతని మరణ వార్త తెలియగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు. కోడారి కొంరయ్య రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగి..ప్రజాసేవలో నిమగ్నమై..పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న కోడారి కొంరయ్య సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను ఇస్సిపేట సర్పంచ్ గా గెలిపించుకున్నారు. ఇస్సిపేట గ్రామాన్ని సుందరీకరించడంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివి. ఆయన మరణ వార్త తెలియగానే భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి, తెలంగాణ రైతు విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ రావు (నవత వెంకన్న) సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు భారీ సంఖ్యలో కోడారి కొంరయ్య స్వగృహానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారందరూ అంతిమ యాత్రలో పాల్గొని ఆయనకు చివరిగా ఘనంగా వీడ్కోలు పలికారు.

# కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదు

**: -మరికల్ ఎస్సై మురళి**





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** మరికల్ మండల కేంద్రంలో ఎస్సై మురళి ఆధ్వర్యంలో మరికల్ పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనాలకు బ్లాక్ ఫిలిం ఉంటే కేసులు నమోదు తొలగించేశారు. ఈ సందర్భంగా ఎస్సై మురళి గారు మాట్లాడుతూ... వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఒకవేళ అలాంటివి ఉపయోగిస్తే ఎంవీ ఆక్ట్ సెక్షన్ 77 ప్రకారం 735/- రూ. జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ పత్రాలను మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని తెలిపారు. తల్లి తండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ట్రిబుల్ రైడింగ్ లో మరియు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అధికారులు కోరారు.

# చిలకలూరిపేట రూరల్ ఎస్ఐగా అనిల్ కుమార్



**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జీ. అనిల్ కుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా చిలకలూరిపేట రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం జరిగినది. అనిల్ కుమార్ గతంలో ఐనఓలు, బండ్లమోట్టు, డీఎస్బీలో విధులు నిర్వహించారు.

# అక్రమాల బారి నుంచి ప్రజల్ని కాపాడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: ప్రత్తిపాటి

## -చిలకలూరిపేట మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష



**అక్షర విజేత చిలకలూరిపేట :** రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా అంతుదరి లేకుండా సాగిపోతున్న భూ అక్రమాలు, పెద్దఎత్తున సాగుతున్న అడ్డగోలు రిజిస్ట్రేషన్లను ఆపి ప్రజలు నష్టపోకుండా చూడాలన్నదే ప్రభుత్వం ఉద్దేశంగా తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్ర మంత్రివర్గం 22ఏ జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేసినా, అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నా అదే కారణమన్నారాయన. ఇది గిట్టని వైకాపా నాయకులు వారి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసిన వాళ్లు, అడ్డగోలుగా భూ లావాదేవీలు నిర్వహించిన వారు ప్రభుత్వంపై, అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా చర్యలపై వెనకడుగు వేసేది లేదన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వం, అసైన్డ్ భూములను కొట్టేసి వేసిన వెంచర్ల విషయంలో ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారాయన. శుక్రవారం చిలకలూరిపేట పురపాలక కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణ ప్రణాళిక, శానిటరీ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో పలు అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని పరిస్థితి చిలకలూరిపేటలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పట్టణ పరిధిలో ఎక్కడా అనధికార లేఅవుట్లు ఉండటానికి వీల్లేదని హెచ్చరించారు. వ్యవసాయ భూమి 12 సెంట్లపైనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటే చిలకలూరిపేటలో 2, 3 సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా ఎన్ని లేఅవుట్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. ఎకరమైనా, 2 ఎకరాలైనా అధికారికంగా ఉండాలని, వాటికి రహదారుల వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. అనధికారికంగా వేసిన లేఅవుట్ల కారణంగా పట్టణం అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. అనధికార లేఅవుట్లు వేసి 33 శాతం మున్సిపాలిటీకి కడుతున్నారని, అక్కడ రహదారులు, దీపాలు, మురుగుకాల్వలు, తాగునీరు కూడా రాదన్నారు. గత ఐదేళ్లలో చిలకలూరిపేటలో ఒక్క లేఅవుట్ కూడా అధికారికంగా ఉంది లేదని.. మొత్తం అనధికార లేఅవుట్లేనని వివరించారు. అందులో కొనుగోలు చేసిన వారు ఎప్పటికీ ఇల్లు కట్టుకోలేరని... వసతులు రావన్నారు. కొన్నిచోట్ల ఎకరానికి 80సెంట్లు విక్రయిస్తున్నారని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి కూడా ఉండట్లేదని, ఆ పరిస్థితులు మారాలన్నారు. అలానే సచివాలయాల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వాటన్నింటినీ కమిషనర్ తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. అందుకనే నెలలో 4-5 సచివాలయాలను సందర్శిస్తానని, అక్కడికి స్థానిక ప్రజలను పిలిచి అక్కడ సమస్యలు ఏం ఉన్నాయి, వాటిని పరిష్కారం చేయాల్సిన బాధ్యత స్థానిక సచివాలయ సిబ్బందిపైనే ఉంటుందన్నారు. రహదారులను శుభ్రం చేయడంతోపాటు డంపింగ్ చేసే విషయంలో చంద్రబాబు ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. ఎక్కడ కూడా వీధి దీపం పోయిందనే ఫిర్యాదు రాకూడదన్నారు. దోమల బెడద వీలైనంత వరకు తగ్గించాలని, అందుకు అనుగుణంగా ఫాగింగ్ చేయాలన్నారు. వీలైనంత వరకు ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా వెనక్కి పెట్టుకోవాలని దుకాణదారులకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉన్నంతవరకు ఎలాంటి అద్దెలు చెల్లించకుండా వాడుకోవచ్చని, జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌లో కూడా అద్దెలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అనధికార కుళాయిల విషయంలో చర్యలు అవసరమని సూచించారు ప్రత్తిపాటి. కొత్త కనెక్షన్ కోసం కావాలంటే అప్లై చేసుకోవాలని చెప్పాలని, వాటిని ఇప్పించేందుకు చర్యలు తీసుకుందామన్నారు. ఎక్కడ దీపం పోయినా తక్షణమే వేయాలన్నారు. అదేవిధంగా శానిటేషన్ వర్కర్లు ఎక్కడ పనిచేయక పోయినా మున్సిపల్ అధికారులదే బాధ్యతని తెలిపారు. పౌరసేవలకు అవసరమైన నిధులను తాము సమకూరుస్తామని చెప్పారు. పౌరుగుసేవల సిబ్బందిలో ఎవరు పనిచేయకపోయినా తొలగించే హక్కు అధికారులకు కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్ మేస్త్రీ అయినా వర్కర్ అయినా పని చేయాల్సిందేనని నిష్కర్షగా తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తాగునీటి సమస్య రానివ్వబోమని అన్నారు. కొత్త పింఛన్లు మంజూరుకు ఏ సమయంలోనైనా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉదయం 10 గంటల్లోగా డంపింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్తచెదారం కనిపించినా చర్యలు తప్పవన్నారు. సచివాలయాల పరిధిలో సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా భారత ప్రజలకు స్వాతంత్రం లభించింది

## -కాంగ్రెస్ భవన్ లో క్విట్ ఇండియా దినోత్సవం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా భారత ప్రజలకు స్వాతంత్రం లభించిందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో శుక్రవారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ పాలనలో అణచివేతకు గురైన ప్రజలకు స్వాతంత్రం కల్పించడానికి, బ్రిటిష్ వారిని భారతదేశం నుండి పారద్రోలడానికి మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లారని ఆయన అన్నారు. ఆయన ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా భారత ప్రజలకు స్వాతంత్రం లభించిందని, కానీ ప్రస్తుతం బ్రిటిష్ వారి వారసులుగా దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశాన్ని సమైక్యంగా ఉంచాలని ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేస్తే ప్రస్తుతం బిజెపి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని, బిజెపి దేశభక్తి పనులు ఒక్కటి కూడా చేయకుండా దేశాన్ని నాశనం చేసే పనులు చేస్తుందని ఆయన అన్నారు. ఆనాడు బ్రిటిష్ వారిని భారతదేశం నుండి పారద్రోలడానికి క్విట్ ఇండియా ఉద్యమం ఏ విధంగా జరిగిందో ప్రస్తుతం క్విట్ బిజెపి, ఉద్యమం జరిగి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కేశ వేను మాట్లాడుతూ బ్రిటిష్ వారిని దేశం నుండి పారద్రోలడానికి మహాత్మ గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించారని, నాడు డూ ఆర్ డై అనే నినాదాన్ని ఇచ్చారని, అలాగే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశం నుండి క్రమబద్ధమైన బ్రిటిషు ఉపసంహరణ కోరుతూ భారీ నిరసనను ప్రారంభించిందని ఆయన అన్నారు. అదేవిధంగా సోనియా గాంధీ ఆదేశాల మేరకు జాతీయ యువజన కాంగ్రెస్ ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తూ అనుబంధ సంస్థగా ప్రకటించారని, తద్వారా దేశంలో యువకుల యొక్క సేవలను ఉద్దేశాభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. యువత దేశభక్తితో దేశసేవకు నిమగ్నం అయ్యే ఆలోచనతో తాను యువజన కాంగ్రెస్ ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారని అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని యువజన కాంగ్రెస్ నాయకులందరికీ యువజన కాంగ్రెస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డీ రాజారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజు, రాం భూపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, సేవదల్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రితం, వినయ్, శోభన్, అవీన్, శుభం, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని పొగాకు కంపెనీ సమీపాన 44వ జాతీయ రహదారిపై పప్పు శనగల లోడుతో హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళుతున్న KA 07 B 5484 వాహనం ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో వెనక నుండి ఢీ కొట్టిన వాహన డ్రైవర్ నసీర్ (42 ) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నసీర్ కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా గౌనిపల్లి వాసి. మృతుని అన్న బాబా జానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# పిట్లం మండల వ్యాప్తంగా ఘనంగా నాగుల పంచమి పండగ వేడుకలు



**అక్షర విజేత పిట్లం. :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు పిట్లం గౌరారం రాంపూర్ తిమ్మా నగర్ గ్రామాలలో నాగుల పంచమి పండుగ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు.. ఉదయాన్నే లేచి ఇల్లు వాకిలి శుద్ధం చేసుకుని తలస్నానం ఆచరించి కొత్త బట్టలు ధరించి పూలు పేలాలు కొత్త బట్టలు తీసుకొని నైవేద్యాలు పుట్ట దగ్గరికి తీసుకొని వెళ్లి సమర్పించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా చేసే నాగుల పంచమి పండగ ప్రత్యేక విశిష్టతతో కూడుకొని ఉంటుందని క్రిమి కీటకాల నుండి పంట పొలాలకు పాములు రక్షణ కలిగిస్తాయని వ్యవసాయదారులు రైతులు నమ్ముకుంటారు. అందువల్ల పుట్టలోపాలు పోయడం ఆనవాహితీగా చేస్తూ ఉంటారని గ్రామస్తులు తెలిపారు.



# దింతెనపాడు గ్రామం ఎంపీపీ స్కూల్ ఛైర్మన్ గా కొచ్చర్ల చందు



**అక్షర విజేత దింతె నపాడు :** ఎడ్లపాడు మండల పరిధిలోని దింతెనపాడు గ్రామం స్థానిక ఎంపీపీ స్కూల్లో గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా కొచ్చర్ల చందు వైస్ చైర్మన్ గా తుమ్మలగుంట శ్రావణ సంధ్య మరియు సభ్యులని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. రాజా, ఉపాధ్యాయులు టి.ప్రకాష్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలి

## -విద్యార్థులకు ఆరోగ్యము, మానసిక వికాసం గురించి వివరించాలి

## -ఉన్నతాధికారులు వసతి గృహాలను పర్యవేక్షించాలి

## -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గ వసతిగృహ సలహా సంఘం సమావేశము శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల వసతి గృహముల నూతన విద్యార్థుల ప్రవేశముల కొరకు సమావేశము నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అయినటువంటి ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ మల్లేశం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కే ఉపేందర్, షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ,నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, తహసీల్దారులు, ఎంఈఓ లు నియోజకవర్గంలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహంలోని విద్యార్థుల ఖాళీలను పూర్తి చేయడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ కొన్ని సూచనలు చేశారు. వసతి గృహంలోని మౌలిక వసతులు సక్రమంగా ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అందించే అన్ని రకముల సదుపాయములు వసతులు సకాలంలో అందించేటట్లు చర్యలు తీసుకోవాలి. జిల్లా స్థాయి డివిజన్ స్థాయి అధికారులు వసతి గృహములను సక్రమంగా పర్యవేక్షణ చేయాలి. వసతి గృహం విద్యార్థులు అందరూ చదువు విషయంలో కూడా వసతి గృహ సంక్షేమ అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలి, ఆరోగ్యము మానసిక వికాసము అభివృద్ధి గురించి కూడా అవగాహన కల్పించాలని అన్నారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ఎస్ మండల నాయకులు



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మరికల్ మండల బిఆర్ఎస్ నాయకులు,
మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి రాయచూరులోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రతి సంవత్సరం మాదిరిగా శుక్రవారం నిర్వహించినటు వంటి పూజా కార్యక్రమంలో, మరికల్ మండలం బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమానికి మరికల్ బిఆర్ఎస్ నాయకులు, బసంతయ్య, సురిటి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, పెంట మీది నర్సింలు, కొండారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణ చర్యలు



**అక్షర విజేత కొండపాక** : కొండపాక మండలం దుద్దెడ శివారులో రాజీవ్ రహదారిపై మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు. శుక్రవారం త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు టోల్ ప్లాజా నిర్వాహకులతో కలిసి సూచిక బోర్డులు, ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేశారు. దుద్దెడ మలుపు వద్ద భారీ వాహనాలు అతివేగంగా వెళుతూ బోల్తా పడుతున్నాయి. ఈ విషయంలో వాహనదారులకు గుర్తుపట్టేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అతివేగంగా వాహనాలు నడపకూడదని ఈ సందర్భంగా సిఐ సూచించాడు. అనంతరం గ్రామస్తులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలు లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు అలాంటివి ఎక్కడైనా కనబడితే సమాచారం ఇవ్వాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టారీత్యా చర్యలు తప్పవన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల ద్వారా ఎలాంటి సంఘటనైన తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ, మల్లికార్జున్, ఆరేపల్లి శ్రీను, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మరికల్ లో వికసించిన బ్రహ్మ కమలం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పి.నాగమణి, గౌరీ శంకర్ దంపతులు

**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ :** చాలా అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం పుష్పం నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ రోడ్డు వీధిలో కోమటి పి.నాగమణి, గౌరీ శంకర్ వారి ఇంటిలో బుధవారం రాత్రి బ్రహ్మ కమలం పుష్పం వికసించింది. బ్రహ్మ కమలం పుష్పం చాలా అరుదుగా వికసిస్తాయి. ఇట్టి బ్రహ్మ కమలం పుష్పం అర్ధరాత్రి సమయంలో వికసించి ఉదయం వరకు మళ్లీ ముడుచుకుంటాయి. తమ ఇంటిలో శ్రావణమాసంలో బ్రహ్మ కమలం పుష్పం వికసించడంతో కోమటి పి.నాగమణి, గౌరీ శంకర్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మ కమలం పుష్పానికి పి.నాగమణి దంపతులు బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మ కమలం పుష్పం వికసించడంతో చూడడానికి వీధిలోని ప్రజలు దర్శించుకున్నారు.



అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# నాగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏం ఎల్ ఏ గండ్ర సత్య నారాయణ రావు.



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నాగులపంచమిని పురస్కరించుకుని మొగుళ్ళపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో నాగుల పంచమి సందర్భంగా నాగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు . ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 71 మందికి, రూ.18,19,000 రూపాయలు విడతగా చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి, ముఖ్య మంత్రి సహాయ నిధి సాయం అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్దిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా దరఖాస్తు చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అలాగే లబ్దిదారులకు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50 శాతం విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం



**అక్షర విజేత,హైదరాబాద్ :** పెబ్బేర్ లోప్రజాసంఘాల నాయకులు.బాల్ రెడ్డి మండ్ల రాజు జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల అండ్ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకుసిఐ టి యు .తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెబ్బేర్ మండల కేంద్రం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక ,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి.సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని ఆగస్టు 9న 1942లో. ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి అని తెల్లదొరలకు పిలిపిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరచి విదేశీ గుప్త కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రకటించాలన్నారు .కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బిజెపి నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా వూ దారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుంది.

లేబర్ కోడ్లను నోటిపై చేయడం, భారతీయ న్యాయ సంహిత 2023 ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసింది . సామాన్యులకు మాటల్లో, సంపన్నులు ,కార్పొరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కానీ అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్ద పీట దక్కిందన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ లో భాగంగా సింగరేణి 61బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. మన ఓట్లతో తెలంగాణ నుండి పార్లమెంటుకు వెళ్లిన కిషన్ రెడ్డి బొగ్గు బ్లాక్ ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను వేలం పాట పాడటం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు. రమేష్, సూర్యవంశం రాము. జిల్లా నాయకులు. ఊసన్న మన్యం . బజార్ హమాలీ అధ్యక్షులు ఆంజనేయులు వెంకటేష్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### -నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు.



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** శ్రావణ మాసంలో వచ్చే విశేషమైన పంచమిని పురస్కరించుకుని శుక్రవారం ఉమ్మడి జిల్లాలో భక్తులు నాగుల పంచమిని ఘనంగా నిర్వహించుకున్నారు. నాగ దేవాలయాల్లోని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అలాగే మహిళలు, యువతులు తమ సోదరుల కళ్లను ఆవు పాలతో కడిగారు. నాగమ్మ మిమ్మల్ని చల్లగా చూడండి పాడిపంటలతో సంతానంతో చల్లగా ఉండేలా జీవించు అని మహిళలు భక్తిప్రపత్తులతో నాగ దేవతలకు పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు నాగుల పంచమి పర్వనాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఉదయం నుంచి పసుపు,కుంకుమ,పాలు, పండ్లు, పూలు,ఇతర పూజా ద్రవ్యాలతో పూజలు నిర్వహించారు.ఆలయంలోని నాగదేవత కు ఆలయఅర్చకులు అభిషేకం నిర్వహించారు. చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా భక్తులు పాముల పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్నారు. నాగదేవతలకు పాలతో పాటు, జొన్న పేలాలు, చక్కెర బెల్లం వాటితో తయారుచేసిన ప్రసాదం నివేదించారు. భక్తులు జొన్న పేలాలు వినాయక చవితి వరకు భద్ర పరుచుకుంటారు. నగరంలోనినాగేంద్రుని గుడి వద్ద భక్తులు అభిషేకాలు నిర్వహించారు.శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. వీక్లీ మార్కెట్ నాగేంద్రుని గుడి, రైల్వే స్టేషన్ తిలక్ గార్డెన్ దుబ్బ ప్రభుత్వ ఐటిఐ, పోచమ్మ గల్లీ వినాయక నగర్ పోచమ్మ దేవాలయం ఎల్లమ్మ గుడి నాల్కల్ రోడ్డు, చంద్ర నగర్, సాయినగర్ తదితర ఆలయాల్లో పుట్టల వద్ద మహిళల సందడి నెలకొంది. సోదరుల మంచి కోరుతూ సోదరి పూజలు నాగ దేవత వద్ద నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అలా ఆవు పాలు పుట్టలో పోసి వాటితో సోదరునికి కళ్లను కడిగారు. సోదరుడికి మంచి జరగాలని సోదరి కోరుకుంటుంది. ఇలా నాగుల పంచమి ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

**ఉచిత ఆవు పాలు పంపిణీ...**

పవిత్ర నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని ఇందూరు గో సేవా సమితి అధ్వర్యములో నగరంలోని కోటగల్లి, పెద్ద బజార్, మిర్చి కాంపౌండ్, గాజులపేట, వివిధ ప్రాంతాలలో ఉచిత ఆవు పాలు పంపిణీ చేశారు.

**భూలక్ష్మి మాతా ఆలయంలో...**

నగరంలోని ఓ లక్ష్మీ మాత ఆలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ ప్రతిష్ట కార్యక్రమం ప్రముఖ పండితులు మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

**భీమ రాయ గుడిలో....**

నగరంలోని గాయత్రి నగర్ వద్ద గల భీమ రాయ గుడిలో గల నాగదేవతకు మహిళలు ప్రత్యేక పూజలునిర్వహించారు. నాగదేవత పుట్ట వద్ద పాలు పోసి పూలు పండ్లు సమర్పించి పూజలు నిర్వహించారు.

# ప్రజా పాలన పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

-హామీల అమలులో కాంగ్రెస్ విఫలం!

-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** మరికల్: ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేసి,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికీ కనీస హమీలైన గృహజ్యోతి పథకం ఇండ్లు,ఒంటరి మహిళలకు రెండు వేల రూపాయలు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు.ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా పేదలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సొంత కాంట్రాక్టుల మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదన్నారు.ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పాలన అత్యంత అధ్వాన్నంగా తయారయింది,తక్షణమే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కేసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు పాలెం వెంకటయ్య,బీఎస్పీ నాయకులు కృష్ణ, అజయ్ కుమార్,వెంకటేష్ తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆభయ హస్తం పధకం వెంటనే అమలు చేయాలి

-సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు

-కాశపాగ ఇమ్మయ్య డిమాండ్



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకానికి దీటుగా అంబేద్కర్ అభయ హస్తం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. శుక్రవారం అయన జిల్లా కేంద్రంలో గల ఐబి ప్రాంగణంలో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు త్వరితగతిన కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్ధికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీలను అభివృద్ధి పథంలోకి తేవడం తన బాధ్యతగా ప్రకటించుకున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అంబేద్కర్ అభయాస్తం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలు పొందే పథకాలకు బ్యాంకు లింకెజీ తొలగించాలని కోరారు. 2020-2021, 2021-2022 ఆర్థిక సంవత్సరాల పెండింగ్ రుణాలకు సంబంధించి సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో దళిత బంధు పథకానికి ఎంపికైన లబ్దిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిచ్చి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కొవ్వూరులో ప్రపంచ ఆదివాసి దినోత్సవం

-కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, గోపాలపురం, :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పట్టణంలో
ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా కొవ్వూరు యానాది కాలనీ లో పొట్లూరి గాంధీ అధ్యక్షతన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయన్ని కాపాడాలనివారికి కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, నంబూరి శ్రీమన్నారాయణ ,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జి పెనుమాక జయరాజు పాల్గొన్నారు



# అటల్ గ్రూప్ పై చర్యలు తీసుకోవాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నాణ్యత, లోపాభూయిష్టంగా భవనాలు నిర్మిస్తున్న అటల్ గ్రూప్ విగ్నేశ్వర కన్స్ట్రక్షన్స్ యజమనులపై చర్యలు తీసుకొవాలని సాయి అటకారి హైట్స్ లో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ గ్రూప్ విగ్నేశ్వర కన్స్ట్రక్షన్స్ వారి వద్ద నుండి 75 ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందని, ప్రమోటర్స్ డెవలపర్స్ గా సతీష్ అటల్, ప్రణయ్ అటల్ వ్యవహరిస్తున్నారని అన్నారు. గురువారం రాత్రి 10 గంటలకు రన్నింగ్ లిఫ్ట్ తెగిపోయి ఐదో ఫ్లోర్ నుండి తెగిపోయి భారీ శబ్దంతో కింద పడింది. ఇందులో ఉన్న ఐదుగురు చిన్నారులు త్రుటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారని అన్నారు. భద్రత లోపాల గురించి జరుగుతున్న ప్రమాదాల గురించి పలుమార్లు రాతపూర్వకంగా విన్నవించిన స్పందించలేదని, పైగా నిర్లక్ష్యంగా బాధ్యతారహితంగా వ్యవహరించడం జరుగుతున్నదని అన్నారు. ప్రమాదం సంభవించినందున అటల్ గ్రూప్ విగ్నేశ్వర కన్స్ట్రక్షన్స్ యజమనులపై కలెక్టర్, సీపీ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొవాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత బనగానపల్లి, :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యా లయంనందు జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిధి గా IAS రాజ్‌కుమారి గనియ హజరు కావడం జరిగింది, ఇందులో వివిధ సంగాల నాయకులు ప్రజలు పాలు గొన్నారు గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకటరమణ నాయక్ మరియు నంద్యాల జిలా అధ్యక్షులు శ్రీ హంసవత్ కృష్ణ నాయక్ గిరిజ నుల సమస్యలను, క్లప్తంగా వివరించడం జెరిగినది, తాండ లలో నీరుసమస్య ఉన్నది కావున అధికారులు యుద్ధ ప్రార్ధి పదికన పనులు చేయవలెనని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులుపేర్కొన్నారు గిరిజన తండాలు ఇప్పటి వరకు రోడ్డు సరిగ్గలేవని చెప్పడం జరిగినది, గిరిజన విద్యర్తులకు చదువుకునేందుకు తగిన ప్రోత్సాహకం కావలని అడగడం జరిగింది.చివరగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ రాష్ట్ర అధికారులు ఎస్.వెంకటరమణ నాయక్ మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు హెచ్.కృష్ణానాయక్ కు కలెక్టర్ శాలువాతో సన్మానించడం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలను నిర్వహించుకోవాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలను నిర్వహించుకోవాలని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల, అన్ని గ్రామాల ప్రజలకు, మహిళలకు, సకుటుంబ సపరివార కుటుంబ సభ్యులు నాగుల పంచమి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. నాగుల పంచమి వేడుకల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, సకుటుంబ సపరివారంగా ఆలయాలకు వెళ్లి, నాగుల పంచమి పుట్టకు, నాగేంద్ర స్వామి అంటే సాక్షాత్తు విష్ణు భగవానుడని ప్రతి కుటుంబ సభ్యులు నాగుల పంచమి పండగ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. నాగుల పంచమి పండగను పురస్కరించుకొని నాగసర్పంలో ఉన్న సాక్షాత్తు ఆ విష్ణు దేవుడు పుష్కలంగా వర్షాలు కురిపించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.




# ప్రజలకు రక్షణ భద్రత కోసం కృషి

తొగుట సిఐ లతీఫ్



**అక్షర విజేత కొండపాక :** ప్రజలకు రక్షణ భద్రత ఇతర అవసరమైన సేవలను అందించడంలో అండగా ఉంటామని తొగుట సిఐ లతీఫ్ పేర్కొన్నారు. కొండపాక మండలం దుద్దెడ లో శుక్రవారం ప్రజలకు పలు అంశాలపై అవగాహన ప్రజలకు సేవలు అందించడంలో పోలీసులు ముందు ఉంటారని తెలిపారు. ఏ అవసరమైన పోలీసులకు సమాచారం అందివ్వాలని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. సీసీ కెమెరాలతో ఎక్కడ ఏ సంఘటన జరిగిన తెలిసిపోతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కొత్త వ్యక్తులు సందర్శించిన సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఆదివాసి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. వాజేడు నాగారం మాజీ సర్పంచ్ బోదేబోయిన కృష్ణ జెండా ఆవిష్కరించి, ప్రసంగించారు. ఆదివాసి వారసత్వ సంస్కృతి సాంప్రదాయాలు, ఆదివాసిల భాష, వేషాదరణ భవిష్యత్తు తరాలకు అందించాలని, ఆదివాసి తెగలు అంతరించిపోయే ప్రమాదం ఉన్నందున, ఆదివాసీలు ప్రపంచంలోనే అరుదైన తెగలు, ఆదివాసీలను రక్షించుకోవడం ప్రపంచానికి అవసరమని, 1982 సంవత్సరంలో జెనీవా జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆదివాసీలకు గుర్తింపునిస్తూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించినట్లు, 1994 సంవత్సరం నుండి ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జరుపుతున్నారని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, డాక్టర్ కొమరం మహేందర్
తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ, జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేశ్వరరావు,గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చింత మోహన్, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు, టింగ బుచ్చయ్య, జిల్లా నాయకులు బోధ బోయిన సురేష్, ఆదివాసి నవనిర్మాణ సేన, జిల్లా నాయకులు నల్లబోయిన సర్వేశ్వరరావు, ఎట్టి విద్యాసాగర్ మండల అధ్యక్షులు నాగరాజు, పలు గ్రామాల నుండి

## శ్రావణ శుక్రవారం నాగుల పంచమితో మల్లికార్జున స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది





**అక్షర విజేత కొండపాక :** శ్రావణ శుక్రవారం నాగుల పంచమి కలిసి రావడంతో శుక్రవారం నాడు మర్పడగ శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది ఉదయం 6.30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో ప్రారంభం కాగా అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారికి లఘున్యాస పూర్వకంగా రుద్రాభిషేకం నిర్వహించారు ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు రాహుకాల పూజ భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు సుబ్రహ్మణ్య స్వామి వారికి పంచామృత ఫలరస అభిషేకం జరిగింది తదనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు గట్టు విఠల్ నర్సింహా రెడ్డి మర్యాల రవీందర్ తిరుపతి రెడ్డి చీకోటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే విజయుడు




**అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా ఉమ్మడి ఇటిక్యాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు 52,06,032/- రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే విజయుడు అందజేశారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో మోహినుద్దీన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీటి, సిసి రోడ్లకు మరమత్తులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మజ్లీస్ జాతీయ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నగరంలోని 31వ డివిజన్ లోని ఆటోనగర్, గెలాక్సీ హెూటల్ చౌరస్తా, బోధన్ రోడ్, జైటూన్ మసీద్, పురణి హవేలీ, తైయాబా మసీద్, బీటి, సిసి రోడ్లకు ప్యాచ్ వర్క్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మునవ్వర్ అలీ, మున్సిపాల్ అధికారి ఎంఎ రషీద్, డిఈ ముస్తాక్, టిపిఓ సత్యనారాయణ, ఏఈ సల్మాన్, మహిపాల్ శానిటరి రోడ్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎర్రవల్లి నుండి గద్వాల జిల్లా కేంద్రానికి యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించి నడిగడ్డ ఇలవేల్పైన శ్రీ శ్రీ జమ్మిచేడు జమ్మలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గద్వాల రాజీవ్ సర్కిల్లోని ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ. ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఏర్పాటయి 64 సంవత్సరాలు కావస్తుంది కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలుగా నిలిచేది యువతే అని ఏపార్టీలైన నిలబడాలంటే యువత ముందు ఉండాల్సిందేనని రాజకీయంగా ఎదగడానికి ఎలాంటి రాజకీయ వారసత్వాల సంబంధాలు లేకుండా ఒక కార్యకర్తగా పార్టీలో ఉంటూ యూత్ కాంగ్రెస్లో ముఖ్య పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ యువతను గుర్తిస్తుందని అన్నారు.ఇప్పుడు ఉన్నటువంటి ఉన్నతమైన పదవుల్లో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నుండి ఎన్నుకోబడి ఉన్నతమైన పదవులను పొందగలిగారని యువజన కాంగ్రెస్ కొత్త కమిటీ ఎలక్షన్లు నడుస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క యువత చురుగ్గా పాల్గొని ఒక మంచి యువ నాయకుని ఎన్నుకొని రాష్ట్ర ,దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ముఖ్య పాత్ర వహించి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని యువతను



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర,అలంపూర్ తాలూకా అధ్యక్షులు జోగుల రవి,యువజన కాంగ్రెస్ జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ ఇమాన్యుల్, బిందెల రాజేష్, తిరుమలేష్ ,శ్రీను ,లక్ష్మణ్, ధరూర్ రవి ,హెూస్పురి శ్రీనివాసులు ,ప్రభాకర్ ,వంశీ బైని పరుష రాము, రంజిత్, అడ్డాకుల అజయ్ వివిధ మండలాల ప్రెసిడెంట్లు కాంగ్రెస్ నాయకులు యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**అక్షర విజేత తాండూరు :** తాండూరు పట్టణంలో నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్, పెద్దేముల్, యాలాల మండలాల్లో శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తాండూరు పట్టణంలోని సాయిపూర్లో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి నీరజ దంపతులు నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో, తాండూర్ మండలం మాజీ జెడ్పిటిసి ,గౌడి మంజుల, జిల్లా మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు దేశ్ముఖ్ శకుంతల, ప్రత్యేక పూజలు నిర్వహించారు నియోజకవర్గం లోని తోటి మహిళలతో కలిసి మాజీ జెడ్పిటిసి ,గౌడి మంజుల, జిల్లా మాజీ మహిళా సంఘం అధ్యక్షురాలు దేశు ముఖ శకుంతల, తమ సమీప స్థలాల్లోని పుట్టల వద్దకు వెళ్లి నాగుల పంచమి మి పూజలు నిర్వహించారు పుట్టల్లో పాలు పోసి నాగదేవతలకు నైవేద్యాలు సమర్పించారు.

ఏటా శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున నాగుల పంచమి(గరుడ పంచమి)ని జరుపుకుంటారు. దేశ సంస్కృతిలో నాగదేవత పూజకు గొప్ప విశిష్టత సంప్రదాయముగా ఆచరణలో ఉంది. నిత్యం పూజించే నారాయణుడి శేషశయునుడి పర్వమే ఈ నాగ పంచమి. బ్రహ్మదేవుడు, ఆదిశేషువును అనుగ్రహించిన రోజు ఇదేనన్నమాట.

నాగ పంచమి రోజున ముందుగా ఇల్లు శుభ్రం చేసుకుని తలంటు స్నానం తర్వాత నిత్యపూజ పూర్తి చేస్తారు. దగ్గర్లో ఉన్న పుట్ట వద్దకు వెళ్ళి నీళ్ళు జల్లి ముగ్గు వేసి, పసుపు, కుంకుమలు పెట్టి.. గంధం చిలకరిస్తారు. దీపం, అగరొత్తులు వెలిగించి, అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, పింగళ ఈ ఐదు నాగ దేవతలనూ మనసులో స్మరించుకుని, భక్తిగా నమస్కరించారు.

పాలు, పండ్లు, నాగ పడిగేలు, నువ్వులు, జొన్నపెలాలు, పంచామృతం మొదలైన వాటిని నాగ దేవతకు నైవేద్యంగా పలువురు మహిళలు సమర్పించారు. 'విషాణి తస్య నశ్యంతి నటాం హింసంతి పన్నగాః న తేషా సర్పతో వీర భయం భవతి కుత్రచిత్' అనే మంత్రాన్ని స్మరిస్తూ పుట్ట దగ్గర ఒక ఆకుతో చేసిన దొప్పలో ఆవుపాలు పోయడం కనిపించింది. నాగ



విగ్రహాలకు. నాగ పంచమి పూజ చేసేవారు పగలంతా ఉపవాసం ఉండి, రాత్రికి భోజనం చేస్తారు.

అంతకంటే ముందు ఐదుగురు అతిథులను ఇంటికి ఆహ్వానించి, ప్రసాదం ఇచ్చి, విందు భోజనం పెట్టడం ఆనవాయితీగా ఆచరించారు. నాగ పంచమి రోజున నాగ దేవతను పూజించిన వారికి, సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా, అన్నీ సవ్యంగా అనుకూలంగా ఉంటుందని పండితులు తెలపడంతో నాగ పంచమి, సంతాన సంబంధమైన విషయాలలో శుభం కలుగుతుందని తెలపడంతో సంతానం లేని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com